1
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
మంగళవారం | అక్టోబర్ 01 , 2024 | www.navatelangana.com

సీసీఐ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-చిట్యాల



వరి ధాన్యం, పత్తి సీసీఐ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులను దళారీల నుండి కాపాడాలని సీపీఐ(ఎం), రైతు సంఘాల జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, ఐతరాజు నర్సింహాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం తహశీల్దార్ క్రిష్టా నాయక్‌కు వినతి పత్రం అందజేశారు. క్వింటాల్‌కు రూ.2850 అన్ని రకాల వడ్లకు రూ.1000చొప్పున బోనస్ తోపాటు, పత్తికి క్వింటాల్‌కు రూ.12500 ధర కల్పించి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షులు లడే రాములు, రూపని ఇద్దయ్య, శిరసు హన్మయ్య, సీపీఐ(ఎం) మండల నాయకులు గుడిసె లక్ష్మీనారాయణ, కోనేటి రాములు, రుద్రారపు బిక్షం, రాములు, లక్ష్మయ్య, లింగయ్య పాల్గొన్నారు.

గడ్డం అంజిరెడ్డి వర్ధంతి

నవతెలంగాణ-చిట్యాల



మండలంలోని వెలిమినేడు గ్రామంలో సీపీఐ(ఎం) నాయకులు గడ్డం అంజిరెడ్డి 18వ వర్ధంతి నిసోమవారం నిర్వహించారు. అంజిరెడ్డి స్థూపానికి ఆ పార్టీ సీనియర్ నాయకులు బొంతల చంద్ర రెడ్డి , గడ్డం దశరథరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ అంజిరెడ్డి గ్రామంలో అందరికీ అందుబాటులో ఉండి గ్రామంలో సమస్యలు పరిష్కరించేవారని, చివరి వరకు పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి కుమారులు గడ్డం సత్తిరెడ్డి, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మల్లం మహేష్ ,మండల కార్యదర్శి అరూరి శ్రీను, నేలికంటి నరసింహ , పంది నరేష్, నాతి వెంకటరామయ్య, అరూర్ శంబయ్య ,పోలగోని సత్తయ్య, దేశబోయిన లింగస్వామి, బొంతల నర్సిరెడ్డి, గడ్డం రామకృష్ణారెడ్డి ,గడ్డం చంద్రారెడ్డి ,గడ్డం నర్సిరెడ్డి ,ఏరుగొండ బసవయ్య దాసరి బిక్షం, లింగయ్య ,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

తెప్పలమడుగులో పాఠశాల నిర్మాణమెప్పుడో.. ?

- రెండేండ్లు దాటినా ప్రారంభంకాని పనులు
- ఫిల్లర్ల కే పరిమితమైన బట్టుగూడెం అదనపు తరగతి గదులు
- చేతులెత్తేసిన కాంట్రాక్టర్
- పట్టించుకోని విద్యాశాఖాధికారులు

నవతెలంగాణ-పెద్దవూర

పెద్దవూర మండలం తెప్పలమడుగులో 40ఏండ్ల క్రితం నిర్మించిన ప్రాథమిక పాఠశాల భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరకుంది. దీంతో మనఊరు -మనబడి కింద గత ప్రభుత్వం స్కూల్ నిర్మాణం కోసం రూ. 28 లక్షల నిధులు మంజూరయ్యాయి. దీంతో కాంట్రాక్టర్ రెండేళ్ల క్రితం పాత స్కూల్ భవనం కూల్చివేశారు. అప్పటినుంచి స్కూల్‌ను గ్రామంలోని పంచాయతీ కార్యాలయంలోని చిన్న గదిలో నడుపుతున్నారు. కానీ రెండేళ్ల దాటినా పనులు ఇంకా ప్రారంభం కాలేదు.కూల్చిన స్కూల్ ప్లేస్ లో కంపచెట్లు, గడ్డి, పిచ్చి మొక్కలు మొలిచాయి. దీంతో పాఠశాల నిర్మాణం కాక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు.

మంజూరైనా నిధులు ఎక్కడ ?

తెప్పలమడుగులో స్కూల్‌కి మనఊరు మనబడి రూ.28 లక్షల నిధులు మంజూరయ్యాయి. నిధులు మంజూరు కాగానే నూతన పాఠశాల నిర్మాణం కొరకు స్కూల్ ను కూల్చి వేశారు. ముందుగా అందులో 6 లక్షలు అకౌంట్లో కీ వచ్చాయి.కానీ పనులు ప్రారంభం కాక పోవడం తో నిధులు నిల్చి పోయాయి. మంజూరైన డబ్బులు సరిపోవని కాంట్రాక్టర్ చేతులెత్తేశాడు. అసలు స్కూల్ ఎందుకు కూల్చి నట్లు అనేది ప్రశ్నార్థకంగా మారింది. ఆరు లక్షల నిధులు ఎక్కడ వినియోగించబడ్డాయి? పనులు ఎందుకు ఆలస్యం అవుతున్నాయి?ఇలాంటి అనేక అనుమానాలు గ్రామ ప్రజల్లోచర్చనీయాంశంగా మారింది.

నిధుల వినియోగం - వాస్తవాలు ఏంటి?..



తెప్పల మడుగు పాఠశాల కూల్చిన స్థలంలో మొలిచిన పిచ్చి మొక్కలు

బట్టుగూడెం పాఠశాలకు నిధులు మంజూరయ్యాయు. కానీ ఫిల్లర్లకే పరిమితమైంది. కాంట్రాక్టర్ 5 లక్షలవరకు పెట్టి పిల్లర్లు వేసి వదిలి పెట్టారు. ఇప్పటికి రెండేళ్లు దాటినా నిధులు మంజూరు కాలేదని కాంట్రాక్టర్ చేతులు ఎత్తేసినట్లు తెలుస్తోంది. పనులు పూర్తి చేయమని గ్రామస్తులు పలుమార్లు సంభందిత అధికారులకు కాంట్రాక్టర్ కు ఫోన్లు చేయడం విజ్ఞప్తులు చేసిన ఫలితం లేకుండా పోయింది. ఇక కాంట్రాక్టర్ మాత్రం ఫోన్ ఎత్తని పరిస్థితి నెలకొంది.అలాగే తెప్పలమడుగు పాఠశాల నిధులు రూ.28 లక్షలు మంజూరైనట్లు ఏఈ లస్కర్ నాయక్ గతంలో చెప్పారు. పనులు త్వరలో పూర్తి చేస్తామని కూడా చెప్పారు. రెండేళ్ల అయిన పనులు ప్రారంభించలేదు. అయితే మనఊరు మనబడి కింద మంజూరైన పాఠశాలలు కొన్ని మినహా మిగిలిన పాఠశాలల పనులు నిల్చి పోయాయి. అయితే ఆ నిధులు ఎటు పోయాయి? ఏ పనులకు వినియోగించారో? తెలియాల్సి ఉంది. తెప్పల మడుగు పాఠశాలలో గతం లో 35 మంది విద్యార్థులు ముగ్గురు టీచర్లు ఇప్పుడు 19 మంది పిల్లలు ఇద్దరు టీచర్లు ఉన్నారు.రెండేళ్లుగా పాఠశాల భవనం లేక విద్యార్థులు ప్రయివేట్ బాటపట్టారు.



గ్రామ పంచాయతీ కార్యాలయం లోనే స్కూల్

విద్యార్థులకు బోధన పంచాయతీ కార్యాలయం లోనే

తెప్పల మడుగులో పంచాయతీ కార్యాలయం లోనే విద్యార్థులకు బోధన చేస్తున్నారు. వర్షంవస్తే పంచాయతీ కార్యాలయం లోకి వెళ్లాలంటే బురద నీళ్లతో ఇబ్బందుపడుతున్నారు. పాఠాలు బోధించాలంటే సరైన వసతులు, తాగు నీళ్ల లేవు, మరుగుదొడ్లు లేవు దీంతో విద్యార్థులు, ఉపాధ్యాయులకు తిప్పలు తప్పడం లేదు. పంచాయతీ కార్యాలయం ముందు వున్న కంప చెట్లలోకి విద్యార్థులు మూత్ర విసర్జనకు వెళుతున్నారు. వర్షాకాలం కంప చెట్లలో పాములు, దోమలు, విషపు పురుగులు తిరుగుతున్నాయని పిల్లలకు ఏమైనా జరుగుతుందో నని భయపడి ఉపాధ్యాయులు మూత్రవిసర్జనకు పిల్లలను వారి ఇంటికే పొమ్మని చెప్పి పంపిస్తున్నారంటే అక్కడ పరిస్థితి ఎంత దయనీయంగా ఉంతో అర్థం అవుతుంది. ఉన్నతాధికారులు సమస్యలు పరిష్కరించాలని గ్రామం లోని ప్రజలు విద్యార్థుల తల్లీదండ్రులు కోరుతున్నారు.

ఏఈ లస్కర్ నాయక్ ను వివరణ కోరేందుకు వారం రోజులనుంచి పలుమార్లు ఫోన్ చేసినా ఫోన్ రిసీవ్ చేయడం లేదు.

ఏసీబీ వలలో పశువైద్యాధికారి

నవతెలంగాణ-చింతపల్లి



గేదెలకు ఆరోగ్య భీమా ట్యాగ్ వేసేందుకు ఓ రైతు నుంచి లంచం డిమాండ్ చేసిన పశువైద్యాధికారి ఏసీబీ వలలో చిక్కాడు. ఈ ఘటన సోమవారం చింతపల్లి మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే... మండల పరిధిలోని నసర్లపల్లి గ్రామానికి చెందిన ఇద్దరు రైతులు ప్రధానమంత్రి ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రాం స్కీం కింద బర్రెల కోసం రూ.10 లక్షల రుణం కింద ఏపీజీవీబీలో తీసుకున్నారు. అయితే బర్రెలకు ఆరోగ్య భీమా కు కోసం పశువైద్యాధికారి డీజే పాల్ ను ఆ రైతులు కలిశారు. రుణం మంజూరై 15 రోజులు కావస్తున్నప్పటికీ ఫీల్డ్ మీదికి రమ్మని సదరు రైతులు పలుమార్లు పశువైద్యాధికారిని కోరారు. ఫీల్డ్ మీదికి వెళ్లి కొనుగోలు చేసిన బర్రెలను ఆయన పరిశీలించి వాటికి ట్యాగులు కూడా వేశారు. అనంతరం ఆరోగ్య బీమా ధ్రువీకరించడానికి నిరాకరించి రూ.8000 డిమాండ్ చేశారు. ఏపీజీవీబీ అధికారులు రైతులను ఆరోగ్య బీమా గూర్చి కోరగా వెటర్నర్ డాక్టర్ డీజే పాల్ వద్దకు బతిమిలాడి 6వేలకు ఒప్పందం కుదుర్చుకున్నారు. ఆయన రూ. 6000 ఇస్తామని రైతులు ఒప్పుకున్నప్పటికీ తీసుకోక పోగా రెండు, మూడు రోజుల నుండి వాయిదా వేసుకుంటూ వచ్చారు. ఈ నేపథ్యంలో విసిగిన రైతులు నల్లగొండ ఏసీబీ అధికారులను సంప్రదించారు.సోమవారం ఉమ్మడి నల్గొండ జిల్లా ఏసీబీ డీఎస్పీ జగదీష్ చంద్ర, ఎస్సైలు, వెంకట్రావు, రామారావు తో కలిసి రైతులు పశువైద్యాధికారికి డబ్బులు ఇస్తుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. లంచం డబ్బులు సీజ్ చేసి విచారణ అనంతరం పశువైద్యాధికారి జీజె పాల్ ను రిమాండ్ కు తరలించనున్నట్టు ఏసీబీ అధికారులు పేర్కొన్నారు.

అమరవీరుల ఆశయ సాధనకు కృషి చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్



అమరవీరుల ఆశయసాధనకు కృషి చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఐలాపురం గ్రామానికి చెందిన సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు దీప్లానాయక్ అనారోగ్యంతో మరణించగా అయన భౌతికకాయాన్ని సోమవారం ఆయన సందర్శించి ఎర్రజెండా కప్పి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ దిప్లా నాయక్ ఐలాపురం గ్రామంలో పేద ప్రజలకు హక్కుల సాధన కోసం జరిగిన అనేక పోరాటాల్లో పాల్గొన్నారని, కమ్యూనిస్టు పార్టీపై శత్రువు పార్టీల దాడి ఉన్న నేపథ్యంలో పార్టీ కార్యకర్తల కోసం అహర్నిశలు కృషి చేసి ఐలాపురం గ్రామంలో పార్టీ నిర్మాణం గావించడంలో ప్రధాన పాత్ర పోషించారని తెలిపారు. అయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషిచేసి ఐలాపురం గ్రామంలో ఎర్రజెండ ఎగరవేయడానికి భవిష్యత్ తరానికి స్ఫూర్తిని కావాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కమిటీ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవినాయక్, మల్లు గౌతంరెడ్డి, రాగిరెడ్డి మంగారెడ్డి, సీనియర్ నాయకులు పగిరోజు రామ్మూర్తి, నాయకులు హనుమానాయక్, ఉప సర్పంచ్ వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, శ్రీను నాయక్, తెజావత్ కృష్ణ, బాలాజీ నాయక్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

పేదలకిచ్చిన హామీలను అమలు చేయాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య

నవతెలంగాణ-చింతపల్లి



ఎన్నికల ముందు పేదలకు ఇచ్చిన హామీలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యుడు నారి ఐలయ్య రాష్ట్ర ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు. సోమవారం మాలు గ్రామంలో జరిగిన గ్రామ శాఖ మహాసభ ఆయన మాట్లాడుతూ ఎన్నికల అనంతరం 2 లక్షల లోపు రుణమాఫీ అమలు చేస్తానని చెప్పి 40శాతం మంది రైతులకు మాత్రమే మాఫీ చేసిందన్నారు. అందరికీ మాఫీ చేయాలని కోరారు. రైతుబంధు పథకానిన అమలు చేయాలని, చనిపోయిన రైతుల కుటుంబాలకు రైతు బీమా డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఇల్లు లేని పేదలకు ఇందిరమ్మ పేరుతో ఇల్లు నిర్మిస్తామని చెప్పిన నేటికీ ఎక్కడ అమలు కాలేదన్నారు. మూసి ఒడ్డున పేదలు వేసుకున్న గుడిసెలనకు పునరావాసం కల్పించకుండా ప్రత్యామ్నాయ మార్గం చూపకుండా తొలగించడం అన్యాయమని అన్నారు. అనంతరంతలారి శివను శాఖ కార్యదర్శిగా, శిరసావాడ శీను ను సహాయ కార్యదర్శిగా ఎన్నుకున్నారు. మండల కమిటీ సభ్యుడు తలారి కృష్ణయ్య అధ్యక్షతన జరిగిన ఈ మహాసభలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్ మండల కార్యదర్శి ఉడుగుండ్ల రాములు నాయకులు తలారి శివ. శిరసావాడ శ్రీను. మారగోని గణేష్. ఆలకుంట్ల రవి. ఆర్ అశోక్ . సిద్ధ గొని నాగరాజు. మారగొని గిరి తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ శాంతిని కోరుకునేది కమ్యూనిజం మాత్రమే

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గసభ్యురాలు పాలడుగు ప్రభవతి

నవతెలంగాణ-క్లాక్‌టవర్



ప్రపంచ శాంతిని కోరుకునేది కమ్యూనిజం మాత్రమే అని సీపీఐ(ఎం) జిల్లాకార్యదర్శి వర్గసభ్యురాలు పాలడుగు ప్రభవతి అన్నారు. సోమవారం కనగల్ మండలం బుడుమర్లపల్లి గ్రామ శాఖ మహాసభలో ఆమె మాట్లాడారు. ప్రపంచ దేశాలు యుద్ధాలతో అతలాకుతలమవుతున్న తరుణంలో ప్రపంచానికి ఒక దిక్సూచిగా కమ్యూనిస్టు మార్క్సిస్టు పార్టీలు ఉన్నాయని ప్రజల మధ్యల స్నేహ సంబంధాలు పెంచడం కోసం నిరంతరం కృషి చేస్తుందన్నారు. దేశంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ కూటమి దేశ ప్రజల మధ్య కుల మతాల విభేదాలను పెంచుతూ కాలం వెళ్లబుచ్చుతుందన్నారు. నిరుద్యోగం రోజురోజుకు పెరిగిపోతున్న పట్టించుకోని బీజేపీ ప్రభుత్వ సంస్థలని ప్రవేటు పెట్టుబడుదారులకు దార దత్తం చేస్తూ ప్రజా సంపదను దుర్వినియోగం చేస్తున్నది ప్రజల సమస్యలను గాలికి వదిలేసి పెట్టుబడిదారుల కొమ్ముకాస్తున్న మోడీ ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్తారన్నారు. అనంతరం నుతన కార్యదర్శిగా అనుముల నగేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు .ఈ కార్యాక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి కందుల సైదులు, కానుగు లింగస్వామి,ఇస్తరీ, శశి, శ్రీను, రమేష్, నరేష్, రుద్ర, సరిత, పుష్ప పాల్గొన్నారు.

ఏఈవోలు డిజిటల్ సర్వే చేయాల్సిందే

- లేదంటే శాఖా పరమైన చర్యలు
- వ్యవసాయ శాఖ అధికారి శ్రవణ్

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



ఏఈఓలు క్లస్టర్ పరిధిలోని పంటల సాగుని ఆన్లైన్ లో డిజిటల్ పంట సర్వే చేసి ఆ పంటల వివరాలు ఫోటో తో సహా సర్వేనెంబర్ ఆధారంగా సర్వే చేయాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రవణ్ తెలిపారు. ఈనెల 27 నుండి డిజిటల్ సర్వే చేయాల్సి ఉన్న సౌకర్యాల లేమీ కారణంగా చేయలేదని, ఈ విషయాన్ని ప్రభుత్వం పరిశీలించి తగు సౌకర్యాలు కలిపించినప్పటికీ ఎఈవోలు డిజిటల్ పంట నమోదు విషయంలో ఎలాంటి ప్రగతి లేదని అందువల్ల వెంటనే సర్వే ప్రారంభించాలని సూచించారు. సోమవారం జిల్లా కేంద్రంలో ఏఈఓలు, మండల వ్యవసాయ అధికారులకు డిజిటల్ పంట నమోదు ప్రాముఖ్యతను తెలియజేస్తూ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిజిటల్ పంట నమోదు చేయాలని ఆదేశించారు. అలసత్వం వహించిన వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అదే విధంగా పిఎం కిసాన్ 18వ విడతకు సంబందించి ప్రధానమంత్రి అక్టోబర్ 5న మహారాష్ట్రలోని భాష్యం జిల్లాలో కిసాన్ సమ్మేళన్ నిర్వహిస్తూ నిధులను విడుదల చేస్తున్నారని తెలిపారు. ప్రతీ రైతు వేదిక వద్ద ఏ ఈ ఓ లు, మండల వ్యవసాయాధికారులు రైతులను సమావేశ పరిచి పీఎం కిసాన్ నిధుల విడుదల గురించి తెలియచేస్తూ ఆరోజును కిసాన్ ఉత్సవ్ దివస్ గా పాటించాలని పేర్కొన్నారు.

సంక్షిప్త వార్తలు

● **నాంపల్లి :** నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్ షిప్ (ఎన్ ఎం ఎం ఎస్) అర్హత పరీక్ష కోసం దరఖాస్తు చేసుకున్న మండలంలోని ఆదర్శ పాఠశాల ఎనిమిదవ తరగతి విద్యార్థులకు యూత్ ఫర్ సేవా సహకారంతో నవ నిర్మాణ్ హెల్పింగ్ సోసైటీ ఆధ్వర్యంలో పాఠశాల ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి చేతుల మీదుగా ఉచిత స్టడీ మెటీరియల్, ప్రీవియస్ పేపర్స్‌ను అందజేశారు. విద్యార్థులకు స్వామి వివేకానంద ఉత్సవ సమితి అధ్యక్షులు, సామజిక సేవా కార్యకర్త కర్నాటి శ్రీహరి బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జ్యోతి, నరేష్, వాలంటీర్స్ ఆరెగంటి జగన్, నాంపల్లి కేతన్, ఆశ్విజ్, లక్ష్మీ నారాయణ, విద్యార్థులు పాల్గొన్నారు.

● **పెద్దవూర :** మండలంలోని తుంగతుర్తి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు జానపాటి లక్ష్మణ్‌యాదవ్ దశదిన కర్మ కార్యక్రమానికి సోమవారం నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ హాజరై వారి చిత్రపటానికి పూలమాలవేసి, నివాళులర్పించి, కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ ఛైర్మెన్ జవాజీ వెంకటేశ్వర్లు, తిరుమలగిరి మండలం అధ్యక్షులు పిడిగం నాగయ్య, పెద్దవూర యూత్ అధ్యక్షులు మెండే సైదులు, సురబి రాంబాబు, జానపాటి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

● పెద్దవూర మండలంలోని చింతపల్లి తాండ బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జటావత్ రవి నాయక్ మాతృమూర్తి జటావత్ జంకా దశదిన కర్మకు సోమవారం బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రవీంద్ర కుమార్, నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్‌కుమార్, ఎమ్మెల్సీ కోటిరెడ్డి, మాజీ కార్పొరేషన్ చైర్మెన్లు ఇస్లావత్ రాంచంద్రనాయక్, యడవెల్లి విజేందర్‌రెడ్డి హాజరై నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బిక్ష్య బాబురావు, జవాజీ వెంకటేశ్వర్లు, నాగయ్య, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

● : మండలంలోని వెల్మగూడెం జెడ్పిహెచ్ఎస్‌లో సోమవారం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిదేళ్ళ శ్రీనివాస్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు వసంత్‌కుమార్, హిమావంత్రెడ్డి, రామకృష్ణారెడ్డి, రామాంజిరెడ్డి, సమత, శకుంతల, వెంకటయ్య లెనిన్ బాబు పిఈటి సూర్యనారాయణ, రికార్డు అసిస్టెంట్ ఆయిషా క్రాఫ్ట్ పాల్గొన్నారు.

● **చిట్యాల :** చిట్యాల పట్టణంలోని కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో జరగనున్న దసరా శరన్నవరాత్రోత్సవాలకు హాజరు కావాలని కోరుతూ దేవస్థానం కమిటీ చైర్మెన్ మారగోని అంజనేయులుగౌడ్, కమిటీ డైరెక్టర్లు సోమవారం నకిరేకల్‌లోని ఎమ్మెల్యే వేముల వీరేశం నివాసానికి వెళ్లి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఎమ్మెల్యే విదేశీ పర్యటనలో ఉండడంతో ఆయన సతీమణి వేముల పుష్ప వీరేశం వారి నుండి ఆహ్వాన పత్రికను అందుకున్నారు. అలాగే చిట్యాల మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్నవెంకట్‌రెడ్డి, వైస్ చైర్మెన్ కూరెళ్ళ లింగస్వామి కి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమాల్లో కమిటీ డైరెక్టర్లు బుద్ధ విమల కృష్ణమూర్తి, గంజి వెంకటేశం, రుద్రారపు లింగస్వామి, వనమా నిఖిల్ కుమార్, ఆలయ అధికారి నాగిరెడ్డి పాల్గొన్నారు.

● **నార్కట్‌పల్లి :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ మ్యూజియాన్ని లండన్ పర్యటనలో ఉన్న ఎమ్మెల్యే వేముల వీరేశం సందర్శించారు..ఆ మ్యూజియంలో ఉన్న విశేషాలను అక్కడి స్థానికుల ను అడిగి తెలుసుకున్నారు.

● **త్రిపురారం :** భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు ,క్రీడల మంత్రిత్వ నెహ్రూ యువ కేంద్ర శాఖలో నల్గొండ జిల్లా కేంద్రంలో అకౌంట్స్ అండ్ ప్రోగ్రాం సూపర్వైజర్‌గా 5ఏండ్లు విధులు నిర్వర్తించిన వె. రమేష్ పదవి విరమణ చేశారు. సోమవారం యువజన సంఘాల ఆధ్వర్యంలో ఆయన్ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్ సింగ్, వెంకటేష్, కుటుంబ సభ్యులు బంధుమిత్రులు, మాజీ నేషనల్ యూత్ వాలంటీర్స్ రాష్ట్ర కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

● త్రిపురారం మండలకేంద్రంలో వివిధ ప్రాంతాల్లో మాజీ జెడ్పీటీసీ ధనవత్ మారు, మాజీ ఎంపీపీ ధనవత్ ధన్ సింగ్ నాయక్ పేరున సిమెంట్ బెంచీలు ఉచితంగా అందజేశారు. తహసీల్దార్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పోలీస్ స్టేషన్ వద్ద బెంచీలు ఏర్పాటు చేసారు. ముప్పై బెంచీలను వివిధ గ్రామాల్లో అందుబాటులోకి తేనున్నట్లు ధనవత్ రవి నాయక్ తెలిపారు. కార్యక్రమంలో జి ప్రమీల ఎంపీపీ దన్‌సింగ్ నాయక్,మూడిమాల్ల బుచ్చిరెడ్డి,చందు నాయక్, కాంగ్రెస్ నాయకులు అధికారులు పాల్గొన్నారు.

● **నకిరేకల్ :** నకిరేకల్ పట్టణంలోని మూసి రోడ్డులో మాజీ వార్డ్ మెంబర్ వీరవెల్లి సీతారాములు మాతృమూర్తి శివపార్వతి ఇటీవల మృతిచెందగా సోమవారం జరిగిన దశదినకర్మ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

● నకిరేకల్ పట్టణంలోని శ్రీరామలింగేశ్వర స్వామి దేవాలయంలో మంగళవారం మాస శివరాత్రి సందర్భంగా శ్రీపార్వతి పరమేశ్వరుల కల్యాణ మహోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ ఉప్పల రమేష్ తెలిపారు. ఉదయం 6.30 గంటలకు మూలవిరాట్టుకు అభిషేకం, అలంకరణ, భక్తులచే సామూహిక అభిషేకం, ఆ తరువాత గోపూజ, రుద్రహోమం, 11గంటలకు కల్యాణ మహోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

ఆధార్ కార్డు మాదిరిగా కుటుంబానికి కార్డు

- కలెక్టర్ నారాయణరెడ్డి

నవతెలంగాణ నల్లగొండ కలెక్టరేట్



ప్రతి ఒక్కరికి ఆధార్ కార్డు ఉన్నట్లే ప్రతి కుటుంబానికి ఒక కార్డు ఇచ్చేందుకు ఉద్దేశించి ప్రభుత్వం అమలు చేయనున్న పథకాన్ని నల్గొండ జిల్లాలో సక్రమంగా అమలు చేసేందుకు జిల్లా అధికారులు సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం అయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. అనంతరం సాయంత్రం నిర్వహించిన జిల్లా అధికారుల సమ్మిలిత సమావేశంలో మాట్లాడుతూ కుటుంబ కార్డులో కుటుంబ పెద్ద, కుటుంబ సభ్యులు ,వారి వయస్సు, పురుషులా లేక మహిళల అన్న విషయాలు ఉండాలని, 150 ఇండ్లకు ఒకబృందాన్ని తయారు చేయాలని, 5 రోజుల్లో సర్వే పూర్తిచేసే విధంగా సిద్ధం కావాలని అన్నారు. గ్రామాలలో శానిటేషన్ కార్యక్రమాన్ని మండల ప్రత్యేక అధికారులు రెగ్యులర్ గా నిర్వహించే లా చూడాలని, వచ్చేవారం సానిటేషన్ తో పాటు, మొక్కల పై ఆడిట్ నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. . ఆశ వర్కర్లు గ్రామాల్లో సక్రమంగా పనిచేయాలని, జ్వరాలు వచ్చినప్పుడు తనిఖీ చేసి మందులు ఇవ్వడమే కాకుండా, ప్రసవాలపై దృష్టి సారించాలన్నారు . ఈ సోమవారం 74 మంది ఫిర్యాదుదారులు వారి ఫిర్యాదులను సమర్పించారు. ఈకార్యక్రమంలో ఆదనపు కలెక్టర్ జే .శ్రీనివాస్ మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, డి ఎఫ్ ఓ రాజశేఖర్, స్పెషల్ కలెక్టర్ నటరాజ పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్యారంగాన్ని పటిష్టం చేయాలి

- ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

నవతెలంగాణ-మర్రిగూడ



ప్రభుత్వ విద్య రంగాన్ని పటిష్టం చేయాలని, అప్పుడే విద్యా రంగంలో ఉన్న అంతరాలు తొలగిపోతాయని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని శివన్నగూడ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన ప్రధానోపాధ్యాయులు కొండ్రపల్లి జనార్ధన్ ఉద్యోగ విరమణ ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.ప్రభుత్వ విద్యా రంగం బలోపేతానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని తల్లిదండ్రులను తమ పిల్లలను ప్రభుత్వ బడులలో చదివే విధంగా అవగాహన కల్పించాలన్నారు.సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ ను పునరుద్ధరించాలని అన్నారు.డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేసి గత కౌన్సిలింగ్ లో బదిలీ అయి రిలీవ్ కాకుండా ఉన్న ఉపాధ్యాయులను రిలీవ్ చేయాలన్నారు .పెండింగ్‌లో ఉన్న డీఏ బకాయిలను ఉపాధ్యాయ సమస్యలను ప్రభుత్వానికి నివేదించి పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా ఆయన పదవి విరమణ పొందుతున్న ప్రధానోపాధ్యాయులు కొండ్రపల్లి జనార్ధన్ ను,ఇటీవల బదిలీ అయిన మహేశ్వర వెంకటేశ్వర్లును పూలమాలవేసి శాలువాతో సన్మానించి మెమెంటో అందజేశారు.ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎడ్ల సైదులు,రాష్ట్ర సాంస్కృతిక కార్యదర్శి నల్ల నరసింహ,జన విజ్ఞాన వేదిక ప్రధాన కార్యదర్శి కాంపల్లి రాఫెల్,శ్యాంసుందర్, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు గేర నరసింహ,కాశిరెడ్డి కృష్ణారెడ్డి,మండల విద్యాధికారి బిట్టు శ్రీనివాస్, గిరి యాదయ్య, శ్రీనివాసరావు, కృష్ణయ్య, ప్రధానోపాధ్యాయులు మాలతి, అమృతదేవి, శారద, జయప్రద, కళా శ్రీనివాస్, మాజీ సర్పంచ్ సబితా యాదగిరి రెడ్డి, మాజీ ఎంపీపీలు మెండు మోహన్ రెడ్డి, అనంతల రాజుగౌఢ్, బిక్షమయ్య,యాదగిరి అపర్ణ, సక్కుబాయి, సుజాత,తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల నుండి ప్రజలను కాపాడాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల



నవతెలంగాణ-నకిరేకల్

ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడి తీవ్ర అనారోగ్యం పాలై లక్షల రూపాయలు ఖర్చు పెడుతున్నారని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యం అందించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల అన్నారు. తాటికల్ గ్రామంలో నిర్వహించిన సీపీఐ(ఎం) శాఖ మహాసభలో ఆమె మాట్లాడుతూ ప్రభుత్వాలు ముందు చూపుతో వ్యవహరించాలని అన్నారు. మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్ లాంటి జబ్బుల బారిన పడి ప్రైవేటు దవాఖానాలలో లక్షల రూపాయలు ఖర్చు పెడుతున్నారని తెలిపారు. పరిశుభ్రత, పారిశుద్ధ్యం పనులకు నిధులు కేటాయించి గ్రామాలలో మురుగు కాలువలు, చెట్లు తొలగించుటకు చర్యలు తీసుకోవాలని కోరారు. సీపీఐ(ఎం) మండల కార్యదర్శి రాచకొండ వెంకట్‌గౌడ్, కారింగు యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

డీఎస్సీలో 13వ ర్యాంకు సాధించిన నీరజ

నవతెలంగాణ-నకిరేకల్



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సోమవారం ప్రకటించిన డీఎస్సీ ఫలితాల్లో నకిరేకల్ పట్టణానికి చెందిన కడవేరు నీరజ 13వ ర్యాంకుతో ఎసీటీగా ఉద్యోగం సాధించారు. ఒకటవ తరగతి నుంచి పదవ తరగతి వరకు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, ఇంటర్ విద్యను కాకతీయ జూనియర్ కళాశాలలో పూర్తి చేశారు. డీఎస్సీ పరీక్షకు ఎలాంటి కోచింగ్ తీసుకోలేదని ఇంటి వద్ద ఉంటూ పరీక్షకు సిద్ధం కావడం జరిగిందని తెలిపారు. డీఎస్సీ ఫలితాల్లో ఎస్జీటీగా ఉద్యోగం సాధించడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు.

2
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
మంగళవారం | అక్టోబర్ 01, 2024 | www.navatelangana.com

దేశానికి కమ్యూనిస్టు విధానాలే ప్రత్యామ్నాయం



● సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారేపల్లి శేఖర్ రావు

నవతెలంగాణ-నేరేడుచర్ల

దేశానికి కమ్యూనిస్టు విధానాలే ప్రత్యామ్నాయమని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారేపల్లి శేఖర్ రావు అన్నారు. సోమవారం మండలంలోని ముకుందాపురం గ్రామంలో జరిగిన సీపీఐ(ఎం) గ్రామ శాఖ మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రైతు భరోసా ఎకరాకు రూ.7500 ఇవ్వాలని, ఇప్పటికే వరి నాట్లు పూర్తయి రైతులు పంట సాయం కొరకు ఎదురుచూస్తున్నారని వెంటనే రైతు పెట్టుబడి సాయం అందించి రైతులను ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొదమగుండ్ల నగేష్, మండల కార్యదర్శి సిరికొండ శ్రీను, మహిళా సంఘం నాయకురాలు గంగా రాధమ్మ, పర్సన బోయిన సైదులు బొమ్మ కంటి సంతు పల్లె సామేలు మందలి చినబిక్షం బొమ్మగంటి సైదులు అంజయ్య సిరికొండ వీరమ్మ సుజాత పార్వతమ్మ పాల్గొన్నారు.

ప్రజా పోరాటాల వారధి సీపీఐ(ఎం)

● సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్



నవతెలంగాణ-పాలకీడు

ప్రజా పోరాటాల వారధి సీపీఐ(ఎం) అని ఆ పార్టీ మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్ అన్నారు. సోమవారం మండలంలోని బొత్తలపాలెం గ్రామంలో వడ్డే సైదయ్య అధ్యక్షతన నిర్వహించిన సీపీఐ(ఎం) గ్రామ శాఖ మహాసభకు అనంత ప్రకాశ్, మాజీ జెడ్పీటీసీ ముస్లిం నరసింహ హాజరై మాట్లాడారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను అమలుచేసి అర్హులైన వారందరికీ తెల్ల రేషన్ కార్డులు ఇవ్వాలని కోరారు. అనంతరం బొత్తలపాలెం సీపీఐ(ఎం) గ్రామ శాఖ కార్యదర్శిగా ఆర్లపూడి వీరభద్రంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు వడ్డే సైదయ్య, ఆర్లపూడి వీరభద్రం, కందగట్ల భానుమతి, వడ్డే సావిత్రమ్మ, ఎస్కే మస్తాన్, ఆవిర బోయిన వీరస్వామి, సందా వెంకటేశ్వర్లు, ఆవిర బోయిన అనీల్, శివ, కట్టేబోయిన లింగయ్య పాల్గొన్నారు.

దళితులకు దక్కని పీఠం !



- రెండేండ్లుగా భర్తీ చేయని కోదాడ మార్కెట్ ఛైర్మెన్ పదవి
- ఎస్సీ రిజర్వేషన్ కావడంతోనే ఆలస్యమంటూ ఆరోపణలు
- నియోజకవర్గంలో 50 వేల పైచిలుకు ఓటర్లు ఉన్న సామాజిక వర్గం
- మార్కెట్ చైర్మెన్ పదవిని వెంటనే భర్తీ చేయాలి: కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి కోట గోపి

నవతెలంగాణ-కోదాడ టౌన్

సూర్యాపేట జిల్లా కోదాడ వ్యవసాయ మార్కెట్ చైర్మెన్ పదవి దళితులకు కలగానే మిగిలిపోతోంది. కోదాడ వ్యవసాయ మార్కెట్ చైర్మెన్ పదవికి ఎస్సీ రిజర్వేషన్ ఉన్నప్పటికీ.. గత రెండేళ్లుగాచైర్మెన్ పదవి ఖాళీగానే ఉండడం పట్ల ఎస్సీ సామాజిక వర్గంలో తీవ్ర అసంతృప్తి నెలకొంది. ఎస్సీ సామాజిక వర్గానికి రిజర్వేషన్ ఉండడం వల్లనే అధికారులు జాప్యం చేస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. ఇప్పటివరకు ఆరుగురు వ్యక్తులు చైర్మెన్‌లు పనిచేయగా మొదటిగా ముంద్ర నాగేశ్వరరావు జట్టి వెంకటరెడ్డి, ఎర్నేని వెంకటరత్నం బాబు పైడిమర్రి సత్యబాబు మహబూబ్ జానీ కన్మంత రెడ్డి శశిధర్ రెడ్డిచైర్మెన్‌గా ఉన్నారు. చివరగా మాత్రం బుర్రి సుధారాణి పుల్లారెడ్డి చైర్మెన్‌గా విధులు నిర్వహించారు. బుర్రి సుధారాణి కాల పరిమితి అయిపోయి రెండు సంవత్సరాలు గడుస్తోంది.

అయితే.. వ్యవసాయ మార్కెట్ చైర్మెన్ పదవి అనేది మొదటినుండి డబ్బు ఉన్న వారికే దక్కుతుందనే ఆరోపణలూ ఉన్నాయి. దళిత సామాజిక వర్గంలో అన్ని అర్హతలు ఉన్నవారికి దక్కుతుందా.. అంటే ఇప్పటి వరకు అయితే డబ్బు ఉన్నవారికి, ఇతర నాయకులు వ్యవసాయ మార్కెట్ చైర్మెన్లుగా పదవీకాలంలో కొనసాగారు. ఇక గత ప్రభుత్వంలో అయితే ధర ఎక్కువగా పలికిందనే చెప్పొచ్చు. ఈ నేపథ్యంలో ఇక ఇప్పుడు ఎస్సీ రిజర్వేషన్ కావడం వల్ల డబ్బు పెట్టే వారు లేక, కాల యాపాన చేస్తున్నారా అంటూ.. గుసగుసలు వినిపిస్తున్నాయి.

పార్టీలో కష్టపడ్డ వారికి చైర్మెన్ పదవి దక్కేనా..?

కోదాడ నియోజకవర్గంలో ప్రస్తుత కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులతో నిండిపోవడం వల్ల ఎవరు అసలైన కాంగ్రెస్.. ఎవరు కోసరైన కాంగ్రెస్.. అని గుర్తుపట్టడం కాంగ్రెస్ అధిష్టానానికి పెద్ద తలనొప్పిగా మారిందనే చెప్పొచ్చు. కోదాడ నియోజకవర్గంలో ఏ నామినేటెడ్ పదవి ఇవ్వాలన్నా ఉత్తమ్ దంపతులకు పెద్ద సవాల్ గానే మారిందని అందుకే ఏ నామినేటెడ్ పదవి జోలికి వెళ్లడం లేదని సొంత పార్టీ నాయకులే చెప్పుకొస్తున్నారు.

చైర్మెన్ పీఠం సీనియర్ నాయకులకా ? యువ నాయకులకా ?

కోదాడ వ్యవసాయ మార్కెట్ చైర్మెన్ పదవిని దక్కించుకునేందుకు ఎక్కువగా సీనియర్ నాయకులు పోటీ పడుతూ ఉంటారు. ఈ సారి యువనాయకులకు ఇస్తారంటూ ప్రచారం కూడా గట్టిగానే వినిపిస్తోంది. కోదాడ పట్టణంలో కాంగ్రెస్ కిసాన్ రైతు నాయకుడు సీనియర్ నాయకులు ఒకరైతే.. నడిగూడెం మండలానికి చెందిన మరో యువ నాయకుడు మరొకరు. ఇక ఇక్కడ విచిత్రం ఏమిటంటే ఇక్కడ వినపడే ఇద్దరి నాయకులు కూడా మధ్య తరగతి కుటుంబానికి చెందిన వారే. ఇక వీరిద్దరు కూడా పార్టీ కోసం అహర్నిశలు కష్టపడే నాయకులు కాగా.. ఈ క్రమంలో చైర్మెన్ పదవి డబ్బు ఉన్న వారికి దక్కుతుందా.. లేకుంటే పార్టీ కోసం కష్టపడే నాయకులకు దక్కుతుందా అనేది ఎదురుచూడాలి.

మార్కెట్ చైర్మెన్ పదవిని వెంటనే భర్తీ చేయాలి: కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి కోట గోపి



సూర్యాపేట జిల్లాలో కోదాడ మార్కెట్ చైర్మెన్ పదవిని రిజర్వేషన్ ప్రకారం ఎస్సీలకు కేటాయించడం జరిగింది. సుమారు రెండున్నర సంవత్సరాలు పూర్తి అయినా.. ఇప్పటివరకు అధికారులు కానీ అక్కడ ఉన్న రాజకీయ నాయకులు గానీ చైర్మెన్‌ని నియమించ పోవడం చాలా బాధాకరం. ఇప్పటికైనా చైర్మన్ పదవిని వెంటనే భర్తీ చేయాలి. లేనియెడల పెద్ద ఎత్తున పోరాటానికి పిలుపునిస్తాం.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి

● సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు



నవతెలంగాణ-మోతె

అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు అన్నారు. సోమవారం మోతె మండల పరిధిలోని గోల్ తండ గ్రామంలో జరిగిన సీపీఐ(ఎం) శాఖ మహాసభకు హాజరై మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా లక్షలాదిమంది ప్రజలు ఇండ్లులేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం పేదలకు ఇండ్లు నిర్మించకుండా నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. రాష్ట్రంలో 40 లక్షల కుటుంబాలు రేషన్ కార్డు లేక ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం తక్షణమే రేషన్ కార్డులు మంజూరు చేయాలన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల మూలంగా నష్టపోయిన పంటలకు, కూలిపోయిన ఇండ్లకు వెంటనే పరిహారం చెల్లించాలన్నారు. అంటు వ్యాధులు, విష జ్వరాల బారి నుండి ప్రజా ఆరోగ్యాన్ని రక్షించాలని కోరారు. ప్రభుత్వ ఆసుపత్రులల లో ఖాళీగా ఉన్న డాక్టర్ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. మందుల కొరత నివారించి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో 24 గంటలు వైద్యం అందేలా చర్యలు చేపట్టాలన్నారు. సిపిఎం సీనియర్ నాయకులు గుగులోతు పత్య నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ మహాసభలో గ్రామ కార్యదర్శిగా గూగుల్ తు కృష్ణను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ మహాసభలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కొండ రాములు, బానోతు లచ్చిరాం, చర్లపల్లి మల్లయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకురాలు జంపాల స్వరాజ్యం, సిపిఎం సీనియర్ నాయకులు అచ్చాలు, గ్రామ నాయకులు ధరావత్ బిచ్చు, గుగులోతు బాలాజీ, రవీందర్,పుల్ సింగ్, మల్సూర్, సాములు, చిరంజీవి పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

కోదాడరూరల్: పురుషోత్తం రెడ్డి ఆశయాలు సాధించాలి అని తెలంగాణ ఉద్యమకారుడు కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయపూడి వెంకటనారాయణ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. హైదరాబాదులో పౌర సరఫరాల, భారీ నీటి శాఖ మంత్రివర్యులు మంత్రి నలమాధ ఉత్తంకుమార్ రెడ్డి తండ్రి పురుషోత్తం రెడ్డి మృతి చెందడంతో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి వెంట పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్: మండల పరిధిలోని లింగాల గ్రామానికి చెందిన రణపంగా శ్రవణ్ సామాజిక కార్యక్రమాలను గుర్తించి, భారతీయ స్ఫూర్తి సర్వీస్ సొసైటీ ఇండియా సంస్థ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జాతీయ అవార్డును ప్రకటించిన విషయం విధితమే. అయితే ఈ అవార్డును హైదరాబాదులోని సరస్వతి ఆడిటోరియంలో సెప్టెంబర్ 29 శ్రవణ్‌కు అందజేసినట్టు తెలిపారు. ఈ సందర్భంగా శ్రవణ్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో మహనీయుల బాటలో నడుస్తూ ఎన్నో స్ఫూర్తిదాయకమైన, సేవ కార్యక్రమాలు చేస్తానని ఆయన అన్నారు.

మునగాల: ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన పగిళ్ల మహేశ్వరి కుటుంబానికి సోమవారం ఆర్మీ జవాన్ అమరబోయిన లింగరాజు యాదవ్ రూ.5 వేలు సాయం అందించారు. సోమవారం బీజేపీ మండల అధ్యక్షుడు భద్రం రాజ్ కృష్ణ ప్రసాద్, బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ చేతుల మీదుగా ఆర్థిక సహాయం అందించారు.

కోదాడరూరల్: ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న ఐదు ట్రాక్టర్లను పోలీసులు పట్టుకున్న ఘటన సోమవారం చోటుచేసుకుంది. రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అనంతగిరి మండలం కొత్తగూడెం , మండల పరిధిలోని మంగళితండా గ్రామాల నుంచి ఎలాంటి అనుమతులులేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న 5 ట్రాక్టర్ల పై కేసు నమోదు చేసి పోలీస్ స్టేషన్ కి తరలించినట్లు రూరల్ ఎస్సై అనిల్ రెడ్డి తెలిపారు.

పెన్‌పహాడ్: అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని నాగులపహాడ్ అంగన్వాడి కేంద్రంలోని పిల్లలతో వయోవృద్ధులకు ఉన్న బంధాన్ని తెలుపుతూ, వారిని పూలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ నారాయణ లక్ష్మి, ఆయా మీసాల త్రివేణి పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

● జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో నిర్వహిస్తున్న ప్రజావాణిలో కలెక్టర్ ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. సోమవారం మొత్తం 70 విన్నపాలు వచ్చాయని వాటిలో ఎక్కువగా తహసీల్దార్ సూర్యాపేటకు 19, ఆర్డీవో కార్యాలయానికి 8, జిల్లా వెల్ఫేర్ అధికారికి 7, డిపిఓ కార్యాలయానికి 5 దరఖాస్తులు వచ్చాయని మిగిలిన వివిధ శాఖలకు 31 దరఖాస్తులు అందజేశారని తెలిపారు. సంబంధిత శాఖలు ప్రజల నుంచి వచ్చిన విన్నపాలను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమానికి డబల్ బెడ్ రూమ్ లబ్దిదారులను కొంతమంది వారిని అపోహలకు గురి చేస్తూ తప్పు దోవ పట్టించి ప్రతి సోమవారం ప్రజావాణికి తీసుకుని వస్తున్నారని ప్రజలు వారి నమ్మవద్దన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్ రూమ్ ఇచ్చి తీరుతామని అక్కడ పనులు జరుగుతున్నాయని అన్ని మౌలిక వసతులు సమకూర్చిన తర్వాత లబ్దిదారులకు అందజేస్తామన్నారు. జాబ్ క్యాలెండర్ ద్వారా నిర్వహించబోయే డీఎస్సీలో ఖాళీగా ఉన్న ఆర్ట్ క్రాఫ్ట్ మ్యూజిక్ పోస్టులను భర్తీ గురించి రాష్ట్రవ్యాప్తంగా ఈరోజు జరిగే ప్రజావాణి కార్యక్రమాలలో దరఖాస్తు చేస్తున్నామని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో అధనపు కలెక్టర్ బిస్ లత, డీఆర్డీఓ వివి అప్పారావు, డీఫ్ఓ సతీష్ కుమార్, సిపిఓ కిషన్, డిఎంహెచ్ వొ కోటాచాలం, డీఈవో అశోక్, టీటీడీఓ శంకర్,యెస్సీ అభివృద్ధి అధికారి లత, బీసీ అధివృద్ధి అధికారి అనసూయ,వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, యల్ డీ యమ్ భాపూజీ, డి ఎండబ్ల్యూ జగదిష్ రెడ్డి పాల్గొన్నారు.

పీడీఎస్‌యూ పోరాటం చారిత్రాత్మకం



● పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు పి.మహేష్

నవతెలంగాణ-తిరుమలగిరి

పీడీఎస్‌యూ 50 ఏండ్ల పోరాటం చారిత్రాత్మకమైనదని, పీడిత విద్యార్థుల గొంతుకగ నిలిచిందని పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు పి.మహేష్ అన్నారు. పీడీఎస్‌యూ అర్థ శతాబ్ది ఉత్సవ సభను తిరుమలగిరి మండల కేంద్రంలో పీడీఎస్‌యూ సూర్యాపేట డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సభలో ఆయన మాట్లాడుతూ.. విద్యా కార్పొరేటీకరణ, ప్రయివేట్ యూనివర్సిటీలకు వ్యతిరేకంగా సమరశీల పోరాటాలు చేసిందన్నారు. జార్జ్ రెడ్డి, జంపాల చంద్రశేఖర ప్రసాద్ శ్రీపాద శ్రీహరి, కోలా శంకర్, రంగవల్లి, యనాల వీరారెడ్డి గలాంటి ఎందరెందరో అమరవీరుల రక్త తర్పణతో ఏర్పడిన సంస్థ పీడీఎస్‌యూ అని విద్యార్థులంతా వారి ఆశయ సాధనకు పునరాంకితం అవ్వాలని పిలుపునిచ్చారు. సంస్థ ఏర్పడి 50 సంవత్సరాలు పూర్తవుతుందని గత పోరాట స్ఫూర్తితో నేటి పాలకవర్గాలు అనుసరిస్తున్న విద్యారంగ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా విద్యార్థులు పెద్ద ఎత్తున పోరాటం చేయాలన్నారు. సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మండారి డేవిడ్ కుమార్, పీడీఎస్‌యూ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఇందూరి సాగర్, టీపీటీఫ్ మాజీ జిల్లా అధ్యక్షులు వాసం ప్రభాకర్‌లు మాట్లాడుతూ విద్యార్థులు చదువులతో పాటు సమాజ మార్పు కోసం సాగుతున్న పోరాటాల్లో భాగస్వామ్యం కావాలన్నారు. సమాజంలో సామాజిక సంస్కృతిక ఆర్థిక అంతరాలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయని వాటిని అరికట్టేందుకు పోరాటం చేయాలన్నారు. అందరికీ విద్య ఉపాధి వైద్యం కోసం సమరశీల పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్, పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేబోయిన కిరణ్, ఏఐకేఎంఎస్ డివిజన్ అధ్యక్షులు సంపేట కాశయ్య, డివిజన్ కార్యదర్శి పిడమర్తి భరత్, జిల్లా సహాయ కార్యదర్శి జక్కుల సుధాకర్, రాయిల రాజ్ కుమార్, మండలం అధ్యక్షులు బానోత్ యాకన్న, శ్రీచరణ్, దివ్య, సుధాకర్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటు నమోదుపై అవగాహన

నవతెలంగాణ-చివ్వెంల

ఉపాధ్యాయులు అందరూ ఎమ్మెల్సీ ఎన్నికలో తమ ఓటు నమోదు చేసుకోవాలని టీపీయూఎస్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు లీకుల్ల సాయిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం ఉపాధ్యాయ ఎమ్మెల్సీకి ఓటు నమోదు చేసుకోవాలని ఉపాధ్యాయులను కోరారు. 2019 నాటి ఓటరు జాబితా రద్దు అయ్యిందని ఇప్పుడు నమోదు చేసుకున్న వారికే ఓటు హక్కు ఉంటుందని వెల్లడించారు. ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు, కళాశాలలు, విశ్వ విద్యాలయాలు, మెడికల్, ఇంజనీరింగ్ కళాశాలల్లో 6 సంవత్సరాలలో కనీసం 3 ఏళ్ల పాటు సర్వీస్ పూర్తి చేసిన వారు అర్హులని చెప్పారు. నవంబర్ 6 వరకు గడువు ఉందని తెలిపారు. కార్యక్రమంలో ఎంఈఓ కళారాణి, యమా రమేష్, కృష్ణ, మురళీధర్ రెడ్డి, పాండురంగచారి, భగవాన్ రెడ్డి, వీరయ్య, నాగిరెడ్డి, హరీష్, తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేటలో ఎటువంటి కూల్చివేతలు ఉండవు

● రాష్ట్ర టూరిజం దెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ పటేల్ రమేష్ రెడ్డి



నవతెలంగాణ-సూర్యాపేట

జిల్లా కేంద్రంలో ఎటువంటి కూల్చివేతలు ఉండవని, ప్రజలు భయపడవలసిన అవసరం లేదని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, పేదల ఇండ్లు కూల్చివేత జరగదన్నారు. సూర్యాపేటకు హైడ్రాతో సంబంధం లేదని, హైడ్రా కేవలం ఓఆర్ఆర్ లోపల మాత్రమే పనిచేస్తుందని పేర్కొన్నారు. సూర్యాపేటలో ఎఫ్టిఎల్, బఫర్ జోన్‌ల సర్వే చేయమని ప్రభుత్వం నుండి ఆదేశాలు లేవని తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు కావాలని ప్రజలను తప్పుదోవ పట్టించి, భయానికి గురిచేస్తున్నారని, పేదలు భయపడవలసిన అవసరం లేదని, వారికి కాంగ్రెస్ పార్టీ అండగా వుంటుందని చెప్పారు. భవిష్యత్తులో హైదరాబాదులో వరదలు వచ్చినప్పుడు కాలనీలు మునిగిపోకుండా వుండడానికి హైడ్రా చెరువుల పరిరక్షణ కార్యక్రమం చేపట్టిందన్నారు. సద్దల చెరువు, పుల్లారెడ్డి చెరువులకు ఇప్పటికే చెరువు కట్టల నిర్మాణం జరిగిందని పేర్కొన్నారు. చెరువు కట్టల బయట జరిగిన నిర్మాణాలు కూల్చడం జరగదన్నారు. సూర్యాపేటలో అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ, రోడ్ల నిర్మాణం చేస్తామని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన తరువాత సద్దల చెరువు సుందరీకరణ, పార్క్ ల నిర్మాణం కోసం పది కోట్ల రూపాయలు కేటాయించినట్లు తెలిపారు. ఉర్లుగొండ దేవాలయ అభివృద్ధి కోసం 3కోట్ల రూపాయలు, పిల్లలమర్రి శివాలయం అభివృద్ధి కోసం రెండున్నర కోట్ల రూపాయలు కేటాయించినట్లు చెప్పారు. ఈ సమావేశంలో నాయకులు డాక్టర్ రామ్మూర్తి యాదవ్,రమణ రెడ్డి, సైదిరెడ్డి,కౌన్సిలర్లు షఫీ ఉల్లా,వెలుగు వెంకన్న,నామ అరుణ, జ్యోతి కరుణాకర్ పాల్గొన్నారు.

బతుకమ్మ పండుగను ఘనంగా జరుపుకోవాలి

● బతుకమ్మ ఏర్పాట్లను పరిశీలించిన మున్సిపల్ చైర్మెన్



నవతెలంగాణ-కోదాడటౌన్

బతుకమ్మ పండుగను ఘనంగా జరుపుకుందామని కోదాడ మున్సిపల్ చైర్మెన్ సామినేని ప్రమీల అన్నారు. సోమవారం బాయ్స్ హై స్కూల్ నందు పట్టణంలోని మహిళలు బతుకమ్మ ఆడెందుకు జరుగుతున్న పనులను పరిశీలించి మాట్లాడారు. రేపటి నుంచి నుంచి 9వ తారీకు వరకు జరిగే బతుకమ్మ వేడుకలకు మున్సిపాలిటీ తరపున కోదాడ పట్టణంలోని బాయ్స్ హై స్కూల్ నందు అన్ని ఏర్పాట్లును చేస్తున్నట్లు తెలిపారు. ఏర్పాట్లలో ఎటువంటి లోపాలు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు,కమిషనర్ రమాదేవి, కౌన్సిలర్లు యాదగిరి, వంటిపులి శ్రీను మున్సిపల్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

'విద్యార్థులు పారిశ్రామిక రంగంలో రాణించాలి'

నవతెలంగాణ-కోదాడటౌన్



విద్యార్థులు పారిశ్రామిక రంగంలో రాణించాలని కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ నాగార్జున రావు, ప్రిన్సిపల్ డాక్టర్ గాంధీ అన్నారు. సోమవారం స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ థర్డ్ ఇయర్ ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విద్యార్థులకు మూడు రోజులపాటు జరిగే పిసిబి డిజైన్ అండ్ ఫ్యాబ్రికేషన్ అనే అంశంపై వర్క్ షాప్‌ను వారు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ వర్క్ షాప్‌కు రిసోర్స్ పర్సన్‌గా విశిష్ట ఇన్నొవేటర్ కంపెనీ సీనియర్ ప్రాసెస్ ఇంజనీర్ మిస్టర్ సాదు సాయి సందీప్ హాజరై మాట్లాడారు. మనం నిత్యం వాడే ఎలక్ట్రానిక్ పరికరాలలో పిసిబి ప్రింట్ సర్క్యూట్ బోర్డ్ వెన్నుముక లాంటిదని, పారిశ్రామిక రంగాలలోని సంక్లిష్టమైన యంత్రాల వరకు పిసిబి ఎలక్ట్రానిక్ విడిభాగాలను అనుసంధానం చేయుటకు మరియు పని చేయడానికి అవసరమైన ఫ్రేమ్ వర్క్ అందిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఓడి డాక్టర్ నరేష్ రెడ్డి, డి వెంకట్రామరెడ్డి, రాము, లావణ్య, భవాని అధ్యాపకులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాల ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

● పల్లె దవాఖానలో ఎమ్మెల్యే తనిఖీ



నవతెలంగాణ-అర్వపల్లి

మండలలో గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాల ఏర్పాటుకు కాసర్ల పహాడ్ గ్రామంలో గతంలో ప్రభుత్వానికి అప్పగించిన కాళీ స్థలాన్ని ఎమ్మెల్యే మందుల సామేల్ సోమవారం పరిశీలించారు. రూ.5 లక్షలతో స్థలాన్ని చదును చేసి, రీసర్వే చేయాలని అధికారులను ఆదేశించారు. కాలనీకి చెందిన పలువురు మహిళలు ఎస్సీ కాలనీ కరెంట్ స్తంభాలు ఏర్పాటు, మురుగు కాల్వలను నిర్మించాలని ఎమ్మెల్యేకు సమస్యలను పరిష్కరించాలని తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిళలతో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులతో త్వరలో సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యేగ్రామంలో ఉన్న పల్లె దవాఖానాను ఆకస్మికంగా తనిఖీ చేశారు. రోగులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. గ్రామంలో రోడ్డు మీద నుండి పారుతున్న వరద కాలువ నీటిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీవో పవన్ కుమార్, కాంగ్రెస్ నాయకులు రాజేందర్ రెడ్డి, మోరపాక సత్యం,కుంట్ల సురేందర్ రెడ్డి, గుడిపల్లి మధుకర్ రెడ్డి, దిర్శినపు యాదయ్య, నల్లగుంట శ్రీనివాస్, బొల్లం లింగరాజు, నర్సింగ వెంకటేశ్వర్లు, సోమయ్య, కృష్ణమూర్తి, గిరిబాబు, మహారాజు, యాదగిరి, రాజేష్ పాల్గొన్నారు.

పౌరహక్కుల దినోత్సవ అవగాహనా కార్యక్రమం



నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మున్సిపల్ కేంద్రం మున్సిపల్ కమిషనర్ మామిడి బుచ్చిబాబు ఆధ్వర్యంలో సోమవారం పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా స్థానిక 12వ వార్డులో ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుల, మతాలకు సంబంధం లేకుండా ప్రతి ఒక్కరికీ సమాన సాంఘీక అవకాశాలు, చట్టపరమైన రక్షణ కల్పించాలనే ఉద్దేశంతోనే ఈ సివిల్ రైట్స్ డే ను నిర్వహిస్తున్నారని అన్నారు. సివిల్ రైట్స్ అనేది ప్రభుత్వ చట్టాల ద్వారా ప్రతి ఒక్కరికీ కల్పించే ప్రాథమిక హక్కు అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సంకేపల్లి జ్యోతి, డిప్యూటీ తహశీల్దార్ జాన్ మహ్మద్, హెడ్ కానిస్టేబుల్ రమేష్, వార్డు ఆఫీసర్ జీవన్, అంగన్ వాడీ టీచర్, ఆశావర్కర్, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

'ఆత్మరక్షణకు, శరీర దారుఢ్యానికి కరాటే దోహదం'

నవతెలంగాణ-తుంగతుర్తి



కరాటే నేర్చుకోవడం వల్ల ఆత్మ రక్షణతో పాటు శరీర దారుఢ్యంకు ఎంతో దోహదపడుతుందని కరాటే మాస్టర్ బొంకూరి అరుణ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో మాట్లాడుతూ ఇటీవల తన దగ్గర నేర్చుకున్న విద్యార్థులు సుమన్ ఫోటోకాన్ అకాడమీ ఆధ్వర్యంలో మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలో అత్యుత్తమ ప్రతిభ కనపరచారని ఆమె అన్నారు.మండల కేంద్రంలోని శ్రీ విద్యా భారతి పాఠశాలకు చెందిన లకావత్ దీక్షిత్ నాయక్ అండర్(నైన్) విభాగంలో,22వ నేషనల్ ఓపెన్ కరాటే కుంగుపూ పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించాడని అన్నారు.అతనితో పాటు పాఠశాలకు చెందిన మల్లెపాక లిఖిత్ కుమార్ అండర్ (10) విభాగంలో, మందుల మనీ చంద్ (13)పోటీల్లో తమ అత్యుత్తమ ప్రతిభ ను కనపరిచి గోల్డ్ మెడల్ సాధించారని తెలిపారు. ఈ పోటీలకు ముఖ్య అతిథిగా సినీ హీరో సుమన్,బూడిద సైదులు, మిర్యాలగూడ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి హాజరై విజేతలకు బహుమతులు అందజేసినట్టు తెలిపారు .ఈ మేరకు సోమవారం పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయులు కరాటే పోటీల్లో సత్తా చాటిన సాయి దీక్షిత్ నాయక్, లిఖిత్ కుమార్, వంశీ చందులను అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి మల్లయ్య, డైరెక్టర్ వెంకట గోపాల్,ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

అండర్-14 క్రికెట్ పోటీల్లో సత్తా చాటిన ఆణిముత్యం



నవతెలంగాణ-తుంగతుర్తి

మండల కేంద్రానికి చెందిన వీరబోయిన అఖిలేష్ యాదవ్ అండర్-14 క్రికెట్ పోటీలో సత్తా చాటాడు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎస్జీఎం క్రికెట్ అకాడమీలో జరుగుతున్న పోటీల్లో అండర్-14 ఓపెనర్ బ్యాట్స్‌మెన్‌గా రాణించి ఉమ్మడి జిల్లా క్రికెట్ పోటీలకు ఎంపికయ్యాడు. ఈనెల 3న జరిగే ఉమ్మడి జిల్లా క్రికెట్ పోటీల్లో పాల్గొననున్నారు. దీంతో మండలంలోని పలువురు అఖిలేష్ యాదవ్ ను అభినందించారు.

మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ కల్పించాలి

● తెలంగాణ మాదిగ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు పిడమర్తి రవి



నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

తెలంగాణలో జిల్లాల వారీగా వర్గీకరణ చేసి మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ కల్పించాలని తెలంగాణ మాదిగ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు పిడమర్తి రవి అన్నారు. రాష్ట్ర మాదిగ జేఏసి ఛైర్మన్ పిరమర్తి రవి నాయకత్వంలో చేపట్టిన మాదిగల మేలుకొలుపు యాత్ర మాదిగ జేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కొండమీది గోవిందరావు ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని రాజీవ్ నగర్ చౌరస్తాకు సోమవారం చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో 1994 లో ఎమ్మార్పీఎస్ డిమాండ్ ప్రకారం మాదిగలకు నష్టం జరుగుతుందన్నారు. ప్రస్తుత జనాభా లెక్కల ప్రకారం మాదిగ, మాదిగ ఉపకులాలకు 12 శాతం రిజర్వేషన్ కల్పించాలన్నారు. ఈ మాదిగల మేలుకొలుపు యాత్ర సూర్యాపేట నుంచి సోమవారం సాయంత్రం ఖమ్మం, మంగళవారం వరంగల్‌కు చేరుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదిగ జేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కొండమీద గోవిందరావు, నాయకులు పిడమర్తి వెంకటయ్య ఆరె నాగరాజు, మాదిగ జేఏసీ యూత్ జిల్లా అధ్యక్షుడు బొజ్జ సంజయ్, యువజన రాష్ట్ర నాయకులు బెజవాడ శ్రవణ్, ఎం హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు మైసా ఉపేందర్, మీసాల మహేష్, దేవరకొండ నరేష్, నక్క మహేష్, అసిస్టెంట్ ప్రొఫెసర్ గుండ్లపల్లి సుధాకర్, బండారి నరేందర్, పడిదల శంకర్, నెమ్మాది ప్రభు పాల్గొన్నారు.

ఎంఈఓకు ఉపాధ్యాయ సంఘాల ఆత్మీయసన్మానం

నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట మండల విద్యాధికారిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన గవ్వల జ్యోతిని సోమవారం ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం, టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో స్వాగతం పలుకుతూ ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు కట్ట మల్లయ్య, మండల ప్రధాన కార్యదర్శి జనపాల కిషన్, టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కంచి రవికుమార్, ఉపాధ్యాయ నాయకులు మంకాలకుమారస్వామి, ఐక్య ఉపాధ్యాయ సంఘం జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ సిలివేరుఅనిల్‌కుమార్, త్రివేణి, ప్రసాద్, పాల్గొన్నారు.



వాటర్‌ప్లాంట్‌ను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-వలిగొండ రూరల్

చౌటుప్పల్‌లోని దివీస్ లాబరేటరీ వారి సౌజన్యంతో ఏర్పాటుచేసిన వాటర్‌ఫిల్టర్‌ను గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని మాజీ సర్పంచ్ మద్దెల సందీప్ అన్నారు.సోమవారం మండలంలోని జాలుకాల్వలో దివీస్ లాబరేటరీ వారు రూ.5.36 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన వాటర్‌ఫిల్టర్‌ను ఆయన కార్యదర్శితో కలిసి ప్రారంభించారు.గ్రామాల అభివృద్ధికి దివీస్ వారు ఎంతో కృషి చేస్తున్నారని, వాటర్‌ఫిల్టర్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో చంద్రారెడ్డి, ఎండి హుస్సేన్, సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



భీమలింగం సాగునీటి కాలువల అభివృద్ధికి కృషి

- **భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి**

నవతెలంగాణ-వలిగొండ



మూసీ నది మీద ఆధారపడ్డ భీమలింగం సాగునీటి కాలువల అభివృద్ధికి కృషి చేస్తానని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి తెలిపారు.సోమవారం సంగెం వద్ద భీమలింగం కత్వ నాతాలగూడెం వద్ద కల్వర్టు,వలిగొండ వద్ద సాగునీటి కాలువ వెల్వర్తి మొగిలిపాక వద్ద సాగునీటి కాలువ,చిత్తాపురం ముద్దాపురం వద్ద కాలువ ఎక్స్టెన్షన్ చేసే ప్రదేశాన్ని నీటిపారుదుల శాఖ అధికారులతో కలిసి సోమవారం సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా మండలకేంద్రంలో ఆయన మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం మూసీనది కాలుష్యాన్ని ప్రక్షాళన చేయడానికి ముఖ్యమంత్రి చొరవ తీసుకుంటున్నట్టు తెలిపారు.అందులో భాగంగానే బునాదిగాని కాలువ, ధర్మారెడ్డిపల్లి, భీమలింగంకత్వ తదితర కాలువలకు ప్రభుత్వం రూ.450 కోట్లు మంజూరు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.పోచంపల్లి, బీబీనగర్, వలిగొండ మండలాల్లోని సాగునీటి కాలువలు అభివృద్ధి చేయడానికి, తగిన ప్రతిపాదనలు సిద్ధం చేయడానికి నీటిపారుదల శాఖ అధికారులకు ఆదేశాలిచ్చినట్టు తెలిపారు.భవిష్యత్‌లో కాలువల చివరిభాగం వరకు సాగునీరందించి భవిష్యత్‌లో కాలువ మరమ్మతులు లేకుండా అభివృద్ధి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ అధికారులు,తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, పాశం సత్తిరెడ్డి, తుమ్మల యుగంధర్‌రెడ్డి, సామ రాంరెడ్డి, బెలిదే నాగేశ్వర్, పలుసం సతీష్, కుంభం వెంకటపాపిరెడ్డి, బోళ్ల శ్రీనివాస్, బతిని సహదేవ, కంకల కిష్టయ్య,ఎమ్మె లింగస్వామి, కొమ్మారెడ్డి నరేష్‌రెడ్డి, కొత్త వెంకటేశం, జక్క జంగారెడ్డి,మాజీ ఎంపీపీ నూతి రమేష్, మాజీ వైస్‌ఎంపీపీ కుంభం వెంకటపాపిరెడ్డి, మాజీ ఎంపీటీసీలు సోమరామిరెడ్డి వెంకట్‌రెడ్డి, పల్లెర్ల భాగ్యమ్మ, రాజు, నీటిపారుదల శాఖ అధికారులు ఈఈ ఖుర్షీద్, డీఈ శాంతి, ఏఈలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాలి

- **సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ**

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్



ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఉద్యమించాలని సీపీఐ(ఎం) రాష్ట్రకమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ కోరారు.సోమవారం, యాదగిరిగుట్ట మండలం పెద్దకందుకూరులో ఆ పార్టీ 16వ శాఖా మహాసభ గుర్రం కిష్టయ్య అధ్యక్షతన నిర్వహించారు.మహాసభల ప్రారంభ సూచకంగా పార్టీ పతాకాన్ని ఆ పార్టీ సీనియర్ నాయకులు జోగు యాదగిరి ఆవిష్కరించారు.మహాసభను ఉద్దేశించి కొండమడుగు నర్సింహ మాట్లాడుతూ రూ.2 లక్షల రుణం ఉన్న రైతులందరికీ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు.ఈ ప్రాంతంలో సాగునీరు, తాగునీరు సమస్య తీవ్రంగా ఉన్న నేపథ్యంలో బస్వాపురం రిజర్వాయర్ పనులను వెంటనే పూర్తి చేసి సాగునీరందించాలని డిమాండ్ చేశారు. అన్ని రకాల వడ్లకు 500 రూపాయల బోనస్ ఇవ్వాలని కోరారు.ముగింపు దశకు వచ్చినప్పటికీ ప్రభుత్వం ఇంతవరకు ఎకరానికి 15 వేల రూపాయల రైతు భరోసా వేయకపోవడం మూలంగా రైతులు ప్రయివేట్ వడ్డీ వ్యాపారుల వద్ద అధిక వడ్డీకి అప్పులు తీసుకోవాల్సిన దుస్థితి దాపురించిందని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రజలకిచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంగ నర్సింహులు, మండలకార్యదర్శి బబ్బూరి పోశెట్టి, మాజీ సర్పంచ్ భీమగాని రాములుగౌడ్, సీనియర్ నాయకులు మిర్యాల చంద్రయ్య, గ్రామ శాఖ కార్యదర్శి కాల్నే స్వామి, మొదటి శాఖ కార్యదర్శి పత్తి నర్సింహులు,రెండో శాఖ కార్యదర్శి జమ్ము వెంకటేష్,పాలసంఘం చైర్మెన్ జోగు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ కో ఆపరేటీవ్ బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ కో ఆపరేటీవ్ బ్యాంక్ అందిస్తున్న సేవలను రైతులు, ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని నల్లగొండ డీసీసీబీ చైర్మెన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి కోరారు. సోమవారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని కో ఆపరేటీవ్ బ్యాంకును నల్లగొండ డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బ్యాంకు రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తక్కువ వడ్డీరేట్లకు రుణాలు అందించే కో ఆపరేటీవ్ బ్యాంకు రైతులకు, ఖాతాదారులకు లబ్ది చేరుతుందని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణమాఫీకి మొదటి ప్రాధాన్యత సహకార బ్యాంకు ఇస్తుందని తెలిపారు. రైతులు గమనించి కమర్షియల్ బ్యాంకులు కాకుండా రైతుల కోసం ఏర్పాటు చేసిన సహకార బ్యాంకులో రుణాలు తీసుకోవాని కోరారు.



మృతురాలి కుటుంబానికి బియ్యం పంపిణీ

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలం కొల్లూరు గ్రామంలో బండి సత్తయ్య, బండి ఉప్పలయ్య తల్లి,బండి మల్లమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా మృతుని కుటుంబాన్ని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జనగామ ఉపేందర్ రెడ్డి పరామర్శించారు. ఆర్థికసాయంగా బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కొల్లూరు కాంగ్రెస్ అధ్యక్షుడు జనగామ శ్రీపాల్‌రెడ్డి, ఆలేరు మాజీ వైస్‌ఎంపీపీ గాజుల లావణ్య వెంకటేష్‌యాదవ్, కొల్లూరు మాజీ సర్పంచ్ పిల్లలమర్రి శంకరయ్య, పెద్దకురుమ బండి మల్లేష్, బీసు కిష్టయ్య, గాజుల అంజయ్య, బండి వెంకటేష్, బండి పరమేష్,అచ్చిని భిక్షపతి ,గాజుల వెంకటేష్ పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

భువనగిరికలెక్టరేట్ :భువనగిరి మండలంలోని నందనంగ్రామంలో సోమవారం పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు.ఈకార్యక్రమంలో తహసీల్దార్ అంజిరెడ్డి, భువనగిరిరూరల్ ఎస్సై వి.సంతోష్‌కుమార్,ఎంపీడీఓ శ్రీనివాస్, మండల అధికారులు పాల్గొన్నారు.

భువనగిరిఅర్బన్ :భువనగిరి పట్టణ కేంద్రంలో మంగళవారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4:30 వరకు 11 కేవీ లైన్ మెయింటెనెన్స్ వర్క్ ఉన్నందున వినాయక చౌరస్తా, నుండి ఎస్‌ఎల్‌ఎన్‌ఎస్ కళాశాల వరకు పాత బస్టాండ్, హనుమాన్ వాడ, న్యూ వివేరాగాంధీ పార్క్,ఆర్బీనగర్, సంతోష్‌నగర్ ,పెంటాజినగర్,శృతినగర్, సస్త్రాబజార్, రాగూర్‌రోడ్, సంజీవయ్యనగర్‌లకు విద్యుత్ అంతరాయం ఉంటుందని పట్టణ ప్రజలు సహకరించాలని విద్యుత్ శాఖ తెలియజేశారు.

చౌటుప్పల్‌రూరల్: కాంగ్రెస్ అధికారంలో కొచ్చి 10 నెలలు గడుస్తున్నా ఇచ్చిన హామీల మీద ఎలాంటి దృష్టి పెట్టడం లేదని సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు చింతల సుదర్శన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.పేద మధ్యతరగతి కుటుంబాలకు ఆశ మిగిలించారే తప్ప 6 గ్యారెంటీలు అమలయ్యే పరిస్థితి లేదని పేర్కొన్నారు.

రాజపేట: మండలంలోని బొందుగుల సెక్టార్ పరిధిలో రఘునాథపురంలో సోమవారం పోషణ్ మహా మీటింగ్ నిర్వహించారు. ఆహారంపై పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.తక్కువఖర్చుతో ఎక్కువలాభాలు ఆహార పదార్థాలు తయారు చేసే విధానం, కిశోర్ బాలికల ఎదుగుదల హ్యాండ్‌వాష్‌పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్‌వైజరు అండాల్, ప్రైమరీ స్కూల్ హెడ్ మాస్టర్ పెంటపర్తి మాధవరెడ్డి, రిటైర్డ్ ఎంఈఓ ఉపేందర్‌రెడ్డి, బల్ల దామోదర్, మహేందర్‌రెడ్డి, స్కూల్ టీచర్స్ ,అంగన్వాడీ టీచర్స్ రజిత, దోతి మహాలక్ష్మి సుజాత పాల్గొన్నారు.

రాజపేట: రాజాపేట మండలకేంద్రంలోని కొత్త కాలనీలో తాళ్లపల్లి వెంకటేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు.మృతుని కుటుంబానికి స్వాతి చికెన్ సెంటర్ ప్రొప్రైటర్ నిమిలా కేదార్‌గౌడ్ సోమవారం 50 కిలోల బియ్యం అందజేశారు. అదేవిధంగా జైశ్రీరామ్ ఫౌండేషన్ వారు రూ.5వేలు, కాంగ్రెస్ నాయకులు రేగు సిద్దులు 50 కిలో బియ్యం వేర్వేరుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో మహేందర్‌గౌడ్, సంఘం మధు, శివ ,భిక్షపతి,సిద్దులు, రమేష్‌గౌడ్, శ్రీను, భిక్షపతి, ఎల్లయ్య, ప్రశాంత్, శ్రీను, నాని, ప్రసాద్, పురుషోత్తంగౌడ్, మహేష్ పాల్గొన్నారు.

యాదగిరిగుట్టరూరల్ :యాదగిరిగుట్ట మండలం గౌరాయపల్లి సోమవారం గొట్టిపాములరాజు కుమారుడు ఆదివారం అకస్మాత్తుగా మరణించాడు.మృతుని కుటుంబానికి సీసా.శ్రీనివాస్ పీఆర్‌సీఎస్ జిల్లా అధ్యక్షుడు 50కేజీల బియ్యం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పల్లెపాటి బాలనర్సయ్య, సామలశ్రీకాంత్, నరేష్, వినోద్, ఉప్పలయ్య, బింగినరహరి, దాశరథి తదితరులు పాల్గొన్నారు.

రాజపేట: మండలంలోని రఘునాథపురం గ్రామంలో పంచాయితీ కార్యదర్శి రేషన్ డీలర్ల ఆధ్వర్యంలో సోమవారం మహలక్ష్మీ పథకం ద్వారా గ్యాస్ సిలిండర్ రూ 500 సబ్సిడీ ప్రొసిడింగ్ పత్రాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పవన్, రేషన్ డీలర్స్‌మాజీ సర్పంచ్ గడిపల్లి శ్రవణ్‌కుమార్, మాజీ ఎంపీటీసీ బుడిగె రేణుకపెంటయ్యగౌడ్, గ్రామశాఖ అధ్యక్షుడు బింగి రమేష్,చల్లూరు చిన్న పోచయ్య, కల్లూరి శ్రీనివాస్‌రెడ్డి, బల్ల యాదేశ్, రచ్చ నర్సింహులు, దొంకేనభాస్కర్, కటకంగణేష్, కలకుట్ల సంపత్ వడ్లకొండ నారాయణ బిదేన నరేందర్, కటకం ప్రశాంత్,బల్ల మురళి, బొమ్మ నరేష్, బల్లమహేష్,బింగి నరేందర్ కటకంశివ, సామలపరమేశ్ పాల్గొన్నారు.

ఆలేరుటౌన్ : ఆలేరు మండలం సాయి గూడెం గ్రామంలో సోమవారం సంఘమిత్ర సేవాసమితి ఆధ్వర్యంలో, ప్రాథమిక పాఠశాలకి, డబుల్ డెస్క్, బెంచీలు, విద్యార్థులకు వాటర్‌బాటిల్స్ సంఘమిత్ర సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు, బొట్ల సంపత్ అందజేశారు.ఈ కార్యక్రమంలో సమన్వయకులు బైరి మహేందర్‌గౌడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.తిరుపతిరెడ్డి, ఉపాధ్యాయురాలు రాణి, సంఘమిత్ర ప్రధాన కార్యదర్శి కాంతులశంకర్, సాయిగూడెం పాలకేంద్రం చైర్మెన్ ఊదరి.రాములు, మాజీ వార్డు సభ్యులు బైరి నర్సయ్యగౌడ్, మాజీ వార్డు సభ్యులు ముద్దేపాక రత్నాకర్, గ్రామస్తులు కుండే గణేష్, చింతకింది శ్రీధర్, బడుగు జహంగీర్, వడ్డేమాన్ నరేందర్ ,సంఘీ స్వామి, నల్లమాస కృష్ణ, బొడ్డు సత్తయ్య, అలేటి నర్సయ్యసంగి వేణు తదితరులు పాల్గొన్నారు.

ఆలేరుటౌన్: నాలుగు లేబర్ కోడ్‌లు, మూడు నల్లచట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ, ఇంద్ర పార్క్ వద్ద తలపెట్టిన ధర్నా జయప్రదం చేయాలని కోరుతూ రెండు ఐఎఫ్‌టీయూ శ్రేణులు మండల కేంద్రం నుండి సోమవారం తరలివెళ్లారు.తరలివెళ్లిన వారిలో ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు గడ్డం నాగరాజు, పద్మ సుదర్శన్, నాయకులు ఎలగందుల సిద్దులు, కొంగరి సాయిరాం, ఎర్రంబెల్లి ఐలయ్య ,తమ్మడి రమేష్, పుప్పాల నరసింహులు, చిరబోయిన రాజయ్య, సాదుల శ్రీకాంత్, చిరబోయిన కొమురయ్య, నల్ల నర్సింగరావు తదితరులు ఉన్నారు.

ఫిజియోథెరపీ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి



ఫిజియోథెరపీ క్యాంపు ప్రతి సోమవారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శారీరక.అంగవైకల్యం కలిగిన విద్యార్థినివిద్యార్థులకు ఫిజియోథెరఫ్ క్యాంపు సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ ప్రభాకర్ తల్లిదండ్రులకు సూచించారు.సోమవారం క్యాంపును ఆయన పరిశీలించారు.జూలూరు జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న పి.ప్రభాకర్ పోచంపల్లి మండల విద్యాధికారిగా బాధ్యతలు చేపట్టారు ఈ సందర్భంగా ఎంఈఓ ప్రభాకర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. అనంతరం ఎంఈఓను పీఆర్టీయూ మండల అధ్యక్షులు మణిపాల్ రెడ్డి ,కార్యదర్శి నర్సింహారెడ్డి, రాజిరెడ్డి, సత్యనారాయణ, నరేందర్‌రెడ్డి, మధుబాబు, దానయ్య, రామ్మూర్తి సన్మానించారు.ఈ కార్యక్రమంలో సరస్వతి విద్యామందిర్ పాఠశాల కరస్పాండెంట్ సత్యనారాయణ ,శాంతినికేతన్ పాఠశాల ఎడ్ల తిరుమలరెడ్డి,కృష్ణవేణి పాఠశాల కరస్పాండెంట్ వంగూరి పాండు,చైతన్య స్కూల్ కరస్పాండెంట్ భాస్కరాచారి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంతోనే గ్రామాలభివృద్ధి

- **ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య**

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్



కాంగ్రెస్ ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి చెందుతాయని, సాగునీరుతో గ్రామాలు సస్యశ్యామలం అవుతాయని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు.సోమవారం, యాదగిరిగుట్ట మండలం ధర్మారెడ్డిగూడెం గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా గ్రామస్తులు ఆయనకు ఘనస్వాగతం పలికారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గం నలుమూలలకు తాగునీరు, సాగునీరందించే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు.గత పది రోజుల నుండి చెరువులను నింపుతూ గ్రామాలను సస్యశ్యామలం చేసే దిశగా అడుగులు వేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎడ్ల రాంరెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మెన్ అయినాల చైతన్యరెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ కల్లేపల్లి శ్రీశైలం, కాంగ్రెస్ మండలఅధ్యక్షులు కానుగు బాలరాజుగౌడ్ పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

భువనగిరి మండలంలోని తాజ్‌పూర్ గ్రామానికి చెందిన షేక్ నసీరోద్దీన్ ఇటీవలనే అనారోగ్యంతో మరణించగా అతని కుటుంబానికి బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన వంతు సహకారంగా ఆర్థికసాయం అందజేశామన్నారు.ఈ కార్యక్రమంలో నసీరోద్దీన్ కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

జిల్లాలో నీరుగారిపోతున్న విద్యావ్యవస్థ

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



జిల్లాలో విద్యావ్యవస్థ పూర్తిగా నీరుగారి పోతుందని లంబాడీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు భూక్యా సంతోష్‌నాయక్ అన్నారు.ఈ విషయమై సోమవారం ప్రజావాణిలో కలెక్టర్ హనుమంతుకె.జెండగేకు ఆయన వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో విద్యావ్యవస్థ పూర్తిగా నిర్వీర్యమైపోతుందన్నారు.కొంతమంది ఉపాధ్యాయుల వల్ల తండాలు, గ్రామాల్లో ఉండే పేదింటి పిల్లలకు ప్రభుత్వ నుండి అందాల్సిన ఉచిత విద్య సరిగా అందడం లేదనారు.పాఠాలు చెప్పాల్సిన ఉపాధ్యాయులు నిర్లక్ష్యం వహిస్తున్నారని, సంక్షేమహాస్టళ్లలో పూర్తిస్థాయిలో తనిఖీ చేసి పిల్లలకు సంపూర్ణమైన వస్తువులు కల్పించాలని డిమాండ్ చేశారు. గిరిజన సంక్షేమ శాఖ అధికారిని నియమించాలని, సంక్షేమ హాస్టల్‌లో వార్డెన్ల కోరుతూ చాలా ఉంది ఒక్క వార్డెన్ మూడు హాస్టళ్లను మెయింటెన్ చేస్తున్నారన్నారు.రాచకొండ గ్రామాల్లో ఉండే పాఠశాలను విజిట్ చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో లంబాడీ హక్కుల పోరాట సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ శేఖర్ నాయక్, రవినాయక్ పాల్గొన్నారు.

కొయ్యలగూడెం చేనేత సహకార సంఘం సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్



చౌటుప్పల్ మండల కొయ్యలగూడెం చేనేత సహకార సంఘం సర్వసభ్య సమావేశం సోమవారం అధ్యక్షులు గడ్డం జయశంకర్ అధ్యక్షతన నిర్వహించారు.సంఘం జమ ఖర్చులను,అంచనా బడ్జెట్‌ను సర్వసభ్య సమావేశంలో సభ్యుల అనుమతితో ఆమోదించారు.చేనేత కార్మికులకు సీఎం రేవంత్‌రెడ్డి రుణమాఫీ చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.చేనేత పరిశ్రమలు ఎదుర్కొంటున్న సమస్యలను సమావేశంలో చర్చించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ జిల్లా ఈశ్వరమ్మ, మాజీ సర్పంచులు మాచర్ల కృష్ణ,గడ్డం నర్సింహ, నాయకులు జెల్లా వెంకటేశం, సూర్యనారాయణ, మధుసూదన్, రమాశంకర్, కొండల్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మెహర్‌నగర్ గ్రామానికి బస్సుసౌకర్యం కల్పించాలి

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

మండలపరిధిలోని మెహర్‌నగర్ గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వర్గ సభ్యులు ప్రసాదం విష్ణు డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలో నిర్వహించిన ఆ పార్టీ శాఖ మహాసభలో ఆయన మాట్లాడారు.గ్రామానికి మండలానికి కూతవేటు దూరంలో ఉన్న గ్రామానికి బస్సు సౌకర్యం లేదన్నారు. దీంతో జలాల్‌పురం వెళ్లి బస్సుకోసం చూడాల్సి వస్తుందని వాపోయారు.మెహర్‌నగర్ నుండి మల్కాపురం వరకు రోడ్డు అక్కడక్కడ గుంతలమయమైందని, వెంటనే అధికారులు రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని కోరారు. నూతన శాఖ కార్యదర్శిగా అశోక్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శివర్గ సభ్యులు మంచాల మధు,మండల కమిటీ సభ్యులు లాలయ్య,రమేష్, నాయకులు భిక్షపతి, నర్సింహ, సత్తమ్మ, భూపాల్ పాల్గొన్నారు.

ప్రజావాణిలో దరఖాస్తులను పరిష్కరించాలి

- **కలెక్టర్ హనుమంతు కే.జెండగే**

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ హనుమంతు కే.జెండగే జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి 55 దరఖాస్తులను స్వీకరించారు.రెవెన్యూశాఖ 35, జిల్లా ఎంప్లాయిమెంట్ 7, జిల్లా పంచాయతీ అధికారి 6,జిల్లా వ్యవసాయ శాఖ 2 మున్సిపాలిటీ, శిశు సంక్షేమ, అటవీ, కో-ఆపరేటివ్, జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖల నుండి ఒక్కొక్కటి చొప్పున వచ్చాయన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కే.గంగాధర్, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ పి.బెన్‌షాలోమ్, జిల్లా ముఖ్య కార్యనిర్వహణఅధికారి శోభారాణి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, కలెక్టరేట్ పరిపాలనాధికారి జగన్మోహన్‌ప్రసాద్, కలెక్టరేట్ సూపరింటెండెంట్ రవికుమార్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

బొల్లెపల్లి పీహెచ్‌సీలో ప్రపంచ హృదయ దినోత్సవం

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలం బొల్లేపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ప్రపంచ హృదయ దినోత్సవం పురస్కరించుకొని ముఖ్యఅతిథిగా ఉప జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ శిల్పిని హాజరై మాట్లాడారు. వైద్య ఆరోగ్య సిబ్బందికి వైద్య ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. జీవనశైలి మార్చుకోవడం, శారీరక శ్రమ, క్రమం తప్పకుండా వైద్య ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం వల్ల మన ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ యామిని, శృతి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ జ్ఞానేశ్వర్, రమాదేవి శ్రీనివాస్‌రెడ్డి ,పల్లెదవాఖాన డాక్టర్లు కొండా మురళీ, కాంచన, నిఖిల్, ప్రీతి, విజయ,దుర్గ,దివ్య, విజయ, పర్యవేక్షక సిబ్బంది రేణుక,పుష్ప, విజయ, సురేష్,జేవీఎస్.రెడ్డి పాల్గొన్నారు.

ప్రజలకు తాగు,సాగునీరందించడమే లక్ష్యం

- **ప్రభుత్వవిప్ బీర్ల ఐలయ్య**

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్



ప్రజలకు సాగు, తాగు నీరందించడమే లక్ష్యమని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. సోమవారం, యాదగిరిగుట్ట మండలం మల్లాపురం, సైదాపూర్ గ్రామాల చెరువులకు నీరు అందిచే దిశగా జలయజ్ఞంలో భాగంగా చెరువులు, కాల్వలను ఆయన పరిశీలించి అధికారులతో కలిసి పరిశీలించారు.ముందుగా బీర్ల ఐలయ్య సైదాపూర్ వీరభద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం మాట్లాడుతూ ఆ తర్వాత మల్లన్న సాగర్ నుండి గండిచెర్వు, సైదాపూర్ చెరువుకు నీరు విడిచిపెట్టాలని అధికారులతో మాట్లాడారు.కాల్వను సందర్శించారు. గండి చెరువుకు వెళ్లే కాలువ నుండి సైదాపూర్ గ్రామానికి వెళ్ళేందుకు మరొక కాల్వను సొంత నిధులతో ఏర్పాటు చేసి సైదాపూర్ చెరువు నింపాలని అధికారులకు సూచించారు. అనంతరం మల్లాపూర్ గ్రామానికి వచ్చే కాల్వ వద్ద ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ అరే విజయ వీరయ్య, యాదగిరిగుట్ట మండలం ఓబీసీ మోర్చా చైర్మెన్ శిఖ అరవింద్‌గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు కానుగు బాలరాజుగౌడ్, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మెన్ అయినాల చైతన్యరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జీవో 25న వెంటనే నిలుపుదల చేయాలి

నవతెలంగాణ-రామన్నపేట

ప్రాథమిక పాఠశాలలో నిర్వీర్యం చేసే జీవో 25న వెంటనే నిలుపుదల చేసి, తరగతికి ఒక ఉపాధ్యాయుని నియమించాలని టీపీటీఎఫ్ జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి ఎస్.సతీష్‌కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని సర్నేనిగూడెం జెడ్పీహెచ్‌ఎస్, సిరిపురం, వెల్లంకి, రామన్నపేట, కొమ్మాయిగూడెం పాఠశాలలలో సోమవారం సంఘం సభ్యత్వ క్యాంప్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలను మంజూరు చేస్తూ ఉపాధ్యాయుల జీపీఎఫ్, టీఎస్జీఎల్‌ఐ, సరెండర్ లీవ్‌ల బకాయిలనూ విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ స్టేట్ కౌన్సిలర్ ఎం.వెంకట్‌రెడ్డి, జిల్లా నాయకులు బి.లింగయ్య, బొక్కవెంకటరెడ్డి, బి.శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్ సంఘం అధ్యక్షులుగా బెదరబోయిన సిద్ధిరాములు

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు మండలం కొలనుపాక గ్రామ , ముదిరాజ్ సంఘం అధ్యక్షులుగా బెదరబోయిన సిద్ధిరాములు సోమవారం ఎన్నికయ్యారు.ఉపాధ్యక్షులుగా చెవ్వురాజు, గోనెలసోములు,ప్రధానకార్యదర్శి బెదరబోయిన వెంకటేష్, కోశాధికారి పొన్నబోయిన బాలరాజు, సహాయ కార్యదర్శి బెదిరబోయిన శ్రీశైలం, కమిటీ సభ్యులు గుండెన కనకయ్య తలారినవీన్,చిట్టబోయిన చంద్రం ,మామిండ్ల నర్సింహులు, బెదరబోయిన ప్రకాష్, తలారి నరేష్ తదితరులు ఎన్నికయ్యారు. నూతన కమిటీకి ఘనంగా సన్మానించారు.

సీపీఐ(ఎం) కాటమయ్యబస్తీ సబ్ శాఖ కార్యదర్శిగా మొరిగాడి రమేశ్

నవతెలంగాణ-ఆలేరుటౌన్



అలేరు పట్టణంలోని కాటమయ్య బస్తీ సీపీఐ(ఎం) సబ్‌శాఖ కార్యదర్శిగా మొరిగాడి రమేష్ ఎన్నికయ్యారు. పట్టణ కార్యదర్శి ఎంఏ ఇక్బాల్ అధ్యక్షతన సోమవారం నిర్వహించిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో గణగాని మల్లేష్, మొరిగాడి మహేష్, మొరిగాడి అశోక్ ,మొరిగాడి అంజయ్య,మొరిగాడి రాజు, దూసరి భిక్షపతి,ఘనగాని కిష్టయ్య,మొరిగాడి స్వరూప, మంజుల ,ఐలి అంజమ్మ, జనగామ భాగ్యమ్మ, చంద్రకళ, తదితరులు పాల్గొన్నారు.

కష్టపడి చదివి జిల్లా 2వ ర్యాంకు

నవతెలంగాణ-త్రిపురారం



దుఃఖాన్ని దిగమింగుకొని కష్టపడి చదివి వ్యాయామ ఉపాధ్యాయుడిగా ఉద్యోగం సాధించిన మండల కేంద్రానికి చెందిన హనుమంతు అనిల్ కుమార్‌గౌడ్ సోమవారం ప్రకటించిన డీఎస్సీ ఫలితాల్లో వ్యాయామ ఉపాధ్యాయుడిగా జిల్లా రెండవ ర్యాంకు సాధించిన అనిల్ కుమార్ గౌడ్ అభినందించారు. హనుమంతు బాలమ్మ కొండయ్యల రెండవ సంతానమైన అనిల్ కుమార్ వ్యాయామ ఉపాధ్యాయులకు ఆసక్తి ఉండడంతో ఎంపీఈడీ పూర్తి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అవనిగడ్డలో కోచింగ్ సెంటర్లో కోచింగ్ తీసుకుంటుండగా తన అన్న చనిపోవడంతో దుఃఖాన్ని దిగమించుకొని కోచింగ్ కొనసాగించి కష్టపడి చదివి ఫలితాన్ని సాధించాడు. వ్యాయమ ఉపాధ్యాయుడి గా ఎంపికైన అనిల్ కుమార్ గౌడ్ స్నేహితులు స్థానికులు అభినందించారు.

గ్రామాలకు సాగు, తాగునీరు అందించడమే లక్ష్యం

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్



ఆలేరు నియోజకవర్గంలోని గ్రామాలకు సాగు, తాగునీరు అందించడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వ విప్, ఆలేరు ని యోజకవర్గం ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ముందుకు సాగుతున్నారని యాదగిరిగుట్ట పీఏసీఎస్ డైరెక్టర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ యేమాల ఏలేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం, యాదగిరిగుట్ట మండలం మసాయిపేట కొత్త చెరువుకు సైదాపురం గొలుసుకట్టు చెరువు నుండి నీళ్ల వచ్చేలా చూడాలని బీర్ల ఐలయ్యకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీర్ల ఐలయ్య సానుకూలంగా స్పందించి నీరు చెరువుకు వచ్చేలా చూస్తానని హామీ ఇచ్చారన్నారు.

సీసీఐ కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలి

- రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం

నవతెలంగాణ-చండూరు



ప్రతి నియోజకవర్గ కేంద్రంలోనూ పత్తి సీసీఐ కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండశ్రీశైలం అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ప్రత్తి సీసీఐ కొనుగోలు కేంద్రాలు గ్రామాలకు కమిషన్ దారులు, దళారులు ప్రవేశించి ప్రారంభంలో ఉన్న ధరను గుంటూరు పత్తి కొనుగోలు కమిషన్ దారులు సిండికేట్ అయ్యి, రూ.7400,రూ. 5,500 వరకు ధర తగ్గించారన్నారు. తేమ పేరుతో అదనంగా10నుండి 15 కిలోల తూకంవేస్తున్నారని,గ్రామాలలోఇంకా అదనంగా తూకం జోకుతూ రైతులనుదోపిడీ చేస్తున్నారన్నారు. మధ్య దళారుల నుండి రైతాంగాన్ని రక్షించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ చండూరు మండల కన్వీనర్ జెర్రిపోతుల ధనంజయగౌడ్, సీఐటీయూ సీనియర్ నాయకు లుచిట్టి మల్ల లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

డిండి ఎత్తిపోతల పథకం డీపీఆర్ ను ఆమోదించాలి

మర్రిగూడ : డిండి ఎత్తిపోతల పథకం డిపిఆర్ ను ఆమోదించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు.సోమవారం మండలంలోని శివన్నగూడ గ్రామంలో మైల సత్తయ్య అధ్యక్షతన జరిగిన ఆ పార్టీ శాఖ మహాసభలో ఆయన మాట్లాడారు..మునుగోడు, దేవరకొండ ప్రాంతాల్లో ఉన్న ప్రాజెక్టులైన సింగరాజుపల్లి,గొట్టిముక్కల,చింతపల్లి, కిష్టరాంపల్లి,శివన్నగూడెం రిజర్వాయర్లకు కొంతమేరకు పనులు జరిగాయని, ఇంకా పూర్తిస్థాయిలో నిర్మాణం జరగాలంటే డిండి ఎత్తిపోతల పథకంకు డీపీఆర్ ఆమోదించి నిధులు కేటాయించి పనులు పూర్తి చేసి రైతాంగానికి సాగు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. .ఈకార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య,కొట్టం యాదయ్యచెల్లం ముత్యాలు, గడగోటి వెంకటేష్,రుద్రాక్షి శ్రీరాములు,పిట్టల రమేష్,చొప్పరి హనుమంతు,గిరి విష్ణు,సురిగి యాదయ్య, పాల్గొన్నారు.

అమరవీరుల స్ఫూర్తితో ఉద్యమించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-పెన్‌పహాడ్



అమరవీరుల స్ఫూర్తితో ప్రజా సమస్యలపై ఉద్యమించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. మండల పరిధిలోని నాగులపాటి అన్నారం గ్రామంలో బుధవారం జరిగిన ఆ పార్టీ గ్రామశాఖ సభలో పాల్గొని ఆయన మాట్లాడారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు వాగ్దానాలను తక్షణమే అమలు చేయాలన్నారు. హైడ్రా పేరుతో పేదల ఇల్లు కూల్చొద్దని, ఇప్పటికే కూల్చిన వారికి పునరావసం కల్పించాలని, సూర్యాపేట పట్టణంలోని సద్దల చెరువు, పుల్లారెడ్డి చెరువు చుట్టుపక్కల ఉన్న ఇళ్లకు మార్కింగ్ చేయడం సరైంది కాదని, పేద ప్రజలు కొన్ని సంవత్సరాలుగా పట్టాలు పొంది జీవనాలు కొనసాగిస్తున్నారన్నారు. ప్రజల్ని భయాందోళనకు గురి చేయడం సరైంది కా దన్నారు. అనంతరం గ్రామశాఖను ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. గ్రామ కార్యదర్శిగా ఐతబోయిన సత్యనా రాయణను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ధనియాకుల శ్రీకాంత్ వర్మ, మండల కార్యదర్శి రణపంగ కృష్ణ, వీరబోయిన రవి, అయితబోయిన సత్యం, అయితబోయిన వెంకన్న, తరమ్మ ధనియాకుల శ్రీనివాస్ నకిరేకంటి నరసయ్య, నకిరేకంటి సత్యం, అభిలాష్, చెరుకుపల్లి వెంకన్న, సాయి, ముత్తయ్య పాపయ్య, వీరస్వామి పాల్గొన్నారు.

అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు వెంటనే ఇవ్వాలి

- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యుడు పుచ్చకాయల నర్సిరెడ్డి

నవతెలంగాణ-క్లాక్‌టవర్



ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని, అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు వెంటనే ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు పుచ్చకాయల నర్సిరెడ్డి, తుమ్మల పద్మ డిమాండ్ చేశారు. సోమవారర పట్టణంలోని 42, 47 వార్డుల శాఖ మహాసభ రాము అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు ఒక్కొక్కటిగా అమలు జరపడంలో ఆలస్యం చేస్తున్నారన్నారు. 42 వార్డు ఆర్టీసీ కాలనీలోండు నెలల నుంచి తీవ్ర మంచినీటిని సమస్యను ఎదుర్కొంటున్నారని, మున్సిపాలిటీ వాళ్లు వెంటనే స్పందించి నీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. మహిళలకు వడ్డీ లేని రుణాలు రూ.10లక్షలు ఇవ్వాలని, విష జ్వరాలపై సర్వే చేసి అవసరమైన వైద్యం ప్రజలకు అందించాలని డిమాండ్ చేశారు. అనంతరం నూతన కమిటీ ఎన్నుకున్నారు. నూతన కార్యదర్శిగా కారంపూడి రాము, సహాయ కార్యదర్శిగా మాటూరి సునీతను ఎన్నుకున్నారు. అంతకుముందు అఖిలభారత సీపీఐ(ఎం) కార్యదర్శి సీతారం ఏచూరికి, పెన్నా అనంతరామ శర్మకి, వై ఆర్ కె రెడ్డికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు ఐలు జిల్లా కార్యదర్శి అనంతుల శంకరయ్య, పట్టణ కమిటీ సభ్యులు మధుసూదన్ రెడ్డి, కే రాము, ఏం సునీత, యాదగిరి, నరేందరు,కే అశోక్, జయశ్రీ, సంతు, అంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ విద్యా కమిషన్ రిపోర్టు ప్రకటించాలి

- టీఎస్‌యూటీఎఫ్ 5వ జిల్లా మహాసభలలో రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్ రాములు

నవతెలంగాణ-సూర్యాపేట



రాష్ట్ర ప్రభుత్వం విద్యా కమిషన్ రిపోర్టును త్వరగా పూర్తిచేసి అమలు చేసినట్లయితే రాష్ట్రంలో విద్యావ్యవస్థ మెరుగు పడుతుందని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్ రాములు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సూర్యాపేట ఐదవ జిల్లా మహాసభలలో భాగంగా రెండవ రోజు సోమవారం స్థానిక జే ఫంక్షన్ హాల్‌లో జిల్లా అధ్యక్షులు నన్నే బోయిన సోమయ్య అధ్యక్షతన జరిగిన జిల్లా మహాసభల ప్రతినిధుల సభలో ఆయన మాట్లాడారు. నూతన జాతీయ విద్యా విధానం పత్రం లోని అసంబద్ధ అంశాలను తొలగించాలని సూచించారు. ప్రతినిధుల సభ అనంతరం 2024 - 26 సంవత్సరానికి సూర్యాపేట జిల్లా టీఎస్ యుటిఎఫ్ నూతన జిల్లా కమిటీని రాష్ట్ర ఎన్నికల అధికారి ఎం రాజశేఖర్ రెడ్డి ఎన్నికల పరిశీలకు జీ నాగమణి ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా ఎస్ సోమయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎస్ అనిల్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులుగా పి.శ్రీనివాస్ రెడ్డి, కే.అరుణ భారతి, జిల్లా కోశాధికారిగా జి వెంకటయ్య, జిల్లా కార్యదర్శులుగా ఆర్ దామోదర్, ఎన్ నాగేశ్వరరావు, వి రమేష్, జే కమల, ఎస్ సోమయ్య, బి ఆడం, డి లాలు, సిహెచ్ రమేష్, కే పాండురంగ చారి, కే బాల సైదిరెడ్డి, కే జ్యోతి ,ఎం రవీందర్ ఎన్నికయ్యారు. ఆడిట్ కమిటీ కన్వీనర్ గా ఎన్ సాంబయ్య, ఆడిట్ కమిటీ సభ్యులుగా టీ ఏ జనార్ధన రావు, డి శ్రీనివాసచారి, ఎన్ వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా అకాడమిక్ కన్వీనర్గా చందా శ్రీనివాసరావు, మహిళా కమిటీ కన్వీనర్‌గా క్రాంతి ప్రభ, స్టడీ సర్కిల్ కమిటీ కన్వీనర్‌గా ఆర్ శ్రీను, సాంస్కృతిక కమిటీ కన్వీనర్‌గా బి ఆనంద్ నియామక మయ్యారు.ఈ సమావేశంలో టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శులు ఎం రాజశేఖర్ రెడ్డి, జి నాగమణి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ అనిల్ కుమార్, పౌర స్పందన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు కే ఏ మంగ, జిల్లా అధ్యక్షులు ఆర్ ధనమూర్తి, టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ జే యాకయ్య, జిల్లా ఉపాధ్యక్షులు పి శ్రీనివాస్ రెడ్డి ,అరుణ భారతి , జిల్లా కోశాధికారి జి వెంకటయ్య, జిల్లా కార్యదర్శి సిహెచ్ వీరారెడ్డి, ఆర్ దామోదర్ ,బి పాపిరెడ్డి, ఎస్ నాగేశ్వరరావు, ఎస్ సోమయ్య, బి ఆడం, వి రమేష్, ఎన్ సాంబయ్య, జనార్దన్ రావు ,పల్లె అనిల్ కుమార్, సిహెచ్ రమేష్ ,ఆర్ శ్రీను, డి శ్రీనివాస్ చారి , బి ఆనంద్ ,ఆర్ సత్యనారాయణ, పి కర్ణాకర్ రెడ్డి, ఏ సీనయ్య ,పి నాగేశ్వరరావు, జి ప్రవీణ్ కుమార్, వై లింగయ్య, వీరేంద్ర, అభినవ్, కే సీనయ్య జిల్లా మహాసభల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆలేరు పట్టణాన్ని తాకిన గోదావరి జలాలకు ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్



కొండపోచమ్మ, మల్లన్నసాగర్ నుండి విడుదలైన నీరు ఆలేరు పట్టణంలోని పెద్దవాగు, దుర్గమ్మ పాదాల చెంతవరకు రావడంతో సోమవారం పభుత్వ విప్ బీర్ల ఐలయ్య, దుర్గమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం పెద్దవాగులో గోధారమ్మకు, కొబ్బరికాయలు కొట్టి, నూతన చీరను సమర్పించి,హారతి ఇచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలేరు నియోజకవర్గం సస్యశ్యా మలానికి కృషి చేసిన ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి,కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి చిత్రపటానికి ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ ప్రతిపక్షాలకు మంచి పని చేస్తున్న, ఆరోపణలను చేయడంతో చురకలంటించారు. గత ప్రభుత్వంలో గోదావరి నీళ్లను ఆలేరు నియోజక వర్గనికి తీసుకొని వచ్చారా అని ప్రశ్నించారు. తపాస్ పల్లి నుండి కొన్నే,బొందుగుల, ఇంకా పలు గ్రామాల చెరువులను మీరు ఎప్పుడైనా నింపారా అని ప్రశ్నించారు.పది రోజులపాటు ముఖ్యమంత్రి, మంత్రులు అధికారులను బతిమిలాడుతూ గోదావరి నీళ్లను తీసుకుని వచ్చి ఆలేరు నియోజకవర్గ రైతుల కాళ్లు కడుగుతు న్నామన్నారు. దీని మీద కూడా మీరు దుర్మార్గమైన ఆరోపణలు చేయడం సరికా దన్నారు. ఇలాంటి ఆరోపణలు చేస్తే మీకు స్థానిక సంస్థ ఎలక్షన్స్ లలో పుట్టగతులు ఉండవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ అయినాల చైతన్యరెడ్డి, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు, కాంగ్రెస్ సభ్యులు పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధం కావాలి

- సీపీఐ(ఎం) జిల్లా కమిటి సభ్యులు దండెంపల్లి సత్తయ్య

నవతెలంగాణ-క్లాక్‌టవర్



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు దండెంపల్లి సత్తయ్య పిలుపునిచ్చారు. ఆదివారం రాత్రి నల్గొండ పట్టణంలోని శివాజీనగర్ ఏరియా సీపీఐ(ఎం) శాఖ మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రెండు లక్షల రుణమాఫీ నేటికీ పూర్తి చేయలేకపోయారని, అనేకమంది అర్హత కలిగిన రైతులు మాఫీ కాక ఇబ్బందులు పడుతున్నారని ఆవేద వ్యక్తం చేశారు. పేదలకు ఇస్తామన్న హామీలు అమలు చేయకుంటే ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకు వస్తున్న అప్రజా స్వామిక విధానాలను తిప్పి కొట్టాలని కోరారు. అంతకుముందు సీపీఐ(ఎం) అఖిల భారత ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, డీవై ఎఫ్ఐ అఖిల భారత నా యకులు, పుష్పన్ లాల్, సీపీ ఐ(ఎం) సీనియర్ నాయకులు అనంతరామ శర్మ, తది తర అమరవీరులకు నివాళు లర్పించారు. అనంతరం నూతన కార్యదర్శిగా బాతుక సత్తయ్య ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మహాసభలో బాతుక సత్తయ్య , యనమల వెంకులు, ఆవుల గిరి ,పొన్నబోయిన లింగస్వామి, రఘు ,యోగి తదితరులు పాల్గొన్నారు.

ఇంకా రుణమాఫీ పూర్తి చేయకపోవడం బాధాకరం

- మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నవతెలంగాణ-రామన్నపేట



రూ.2 లక్షల రైతుల పంట రుణమాఫీ చేస్తామని గొప్పగా చెప్పుకున్న ప్రభుత్వం ఇంకా రుణమాఫీ పూర్తి చేయకపోవడం బాధాకరమని మాజీఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు.సోమవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతు సమస్యలపై రైతుధర్నా నిర్వహించారు. అనంతరం ర్యాలీగా వెళ్లి తహసీల్దార్ లాల్ బహుదూర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ వెంటనే ఎలాంటి షరతులు లేకుండా రూ.2 లక్షల రుణమాఫీ ప్రక్రియను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.రుణమాఫీకి 18 వేల కోట్ల రూపాయలు ఇచ్చామని ఇంకా రూ.13 వేల కోట్లు ఇవ్వాల్సి ఉందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు ప్రకటించగా, రాష్ట్ర ముఖ్యమంత్రి రైతులందరికీ రూ.2లక్షల రుణమాఫీ చేశామని ప్రకటించడం రైతులను మోసం చేయడ మేనన్నారు. ఆరు గ్యారంటీ పథకాలు అమలు చేయలేక హైడ్రా పేరుతో అమాయకుల ఇండ్లను పడగొడుతూ ప్రజల దృష్టిని మళ్లిస్తున్నారని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పోచబోయినమల్లేశం, నాయకులు బందెలరాములు, సాల్వేర్ అశోక్, కంభంపాటి శ్రీనివాస్, ఎడ్ల మహేందర్‌రెడ్డి, వేమవరం సుధీర్‌బాబు, బద్దుల రమేష్, బొక్క మాధవరెడ్డి, కన్నెబోయిన బలరాం, జాడ సంతోష్, మిర్యాల మల్లేష్, దోమల సతీష్, మెట్టు శ్రీనివాస్‌రెడ్డి, మామిళ్ళఅశోక్, బండ శ్రీనివాస్‌రెడ్డి, ఆవుల నరేందర్, రామిని లక్ష్మణ్, ఆమేర్ పాల్గొన్నారు.

పంటలను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే భగత్

నవతెలంగాణ-పెద్దవూర



పెద్దవూర మండలం, కుంకుడు చెట్టు తండాలో నకిలీ పత్తి విత నాలతో నష్టపోయిన రైతులపంట చేలను సోమ వారం నాగా ర్జు నసాగర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ క్షేత్ర స్థాయిలో పరిశీలించి వ్యవసాయ అధికారులకు ఫోన్ చేసి సమస్యను వారి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో రైతులకు ఏ విధమైన ఇబ్బందులు రాకుండా ఉండేదని, నకిలీ విత్తనాలు అమ్మే వారిపై కఠినమైన పీడీ యాక్ట్ లాంటి చట్టాలు తీసుకొచ్చారని తెలిపారు. ప్రస్తుతం ఉన్న ప్రభుత్వంలో రైతుకు కష్టం వచ్చినా వ్యవసాయ అధికారులు కానీ ప్రజా ప్రతినిధులు కానీ పట్టించుకోకపోవడం దారుణమన్నారు. నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, పిడిగం నాగయ్య, మాజీ మార్కెట్ చైర్మెన్ జవాజీ వెంకటేశ్వర్లు, మాజీ మార్కెట్ డైరెక్టర్లు రాజేష్ నాయక్, సురభి రాంబాబు, రాయనబోయిన రామలింగయ్య, దుండిగల్ శ్రీను తదితర నాయకులు, రైతులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

ఆలేరుటౌన్ : ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ మాజీ అధ్యక్షులు ,గొంగిడి మహేందర్‌రెడ్డి సోమవారం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, ప్రభుత్వ వైఫల్యాల గురించి చర్చించారు.ప్రజల పక్షాన నిలిచి పనిచేయాల్సిందిగా మాజీ సీఎం కేసీఆర్ సూచించారు.మాజీ సీఎంను కలిసిన వారిలో గడ్డమీద రవీందర్, గంగులశ్రీనివాస్, ఆరుట్ల లక్ష్మీ ప్రసాద్ రెడ్డి తదితరులు ఉన్నారు.

చిట్యాల: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతిఒక్కరి బాధ్యత అని ఆసరా స్వచ్ఛంధ సేవ సంస్థ అధ్యక్షుడు మేడి హరికృష్ణ అన్నారు. మండలంలోని వట్టిమర్తి గ్రామంలో ఆసరా స్వచ్ఛంధ సేవ సంస్థ ఆధ్వర్యంలో స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా మేడి హరికృష్ణ మాట్లాడుతూ ప్లాస్టిక్ వల్ల పర్యావరణానికి నష్టం కలుగుతుందని, ప్రతిఒక్కరూ ప్లాస్టికును నిషేధించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి పరమేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పందిరి రమేష్, సూర్యప్రకాష్, ఎఎన్ఎమ్ నాగరాణీ, సరిత, జ్యోతి, సంస్థ సభ్యులు అంజనపల్లి శివసాయి,సైదులు లింగస్వామి తదితరలు పాల్గొన్నారు.

చిట్యాల మండలంలోని జిల్లా ఉన్నత, ప్రాథమిక పాఠశాలలను సోమవారం జిల్లా డీసీబీ సెక్రెటరీ కొమ్ము శ్రీనివాస్, అకాడమిక్ మానిటరింగ్ కోఆర్డినేటర్ రామచంద్రయ్య నాయక్, మండల విద్యాధికారి సైదా నాయక్‌లు నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే టెస్టును గురించి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరుణాకర్‌రెడ్డి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంబటి సత్తయ్య, ఉపాధ్యాయులు మంజుల, సుధాకర్ రెడ్డి, బాదం భిక్షపతి,ప్రత్యేక ఉపాధ్యాయులు బోయ శ్రీనివాసులు, సిఆర్పి జాన్ కిషోర్, ప్రవళిక తదితరులు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి: ఫోరమ్ ఆఫ్ ఫిజికల్ సైన్స్ టీచర్స్ నార్కట్‌పల్లి మండల కోఆర్డినేటర్‌గా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నక్కలపల్లి ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయురాలు మారోజు ఉమ ని సోమవారం ఎన్నుకున్నారు. ఎన్నిక కావడం పట్ల తేజస్విని సాహితీ సంస్థ అధ్యక్షులు పెందోటి సోము ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి రామకృష్ణ, వీరబ్రహ్మేంద్ర స్వామి దేవస్థానం చైర్మన్ చో ళ్లేటి బ్రహ్మచారి, వైస్ చైర్మన్ రమేష్ ,ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ కోశాధికారి సత్యనారాయణ తదితరులు హర్షం వ్యక్తం చేశారు. మండల కోఆర్డినేటర్ గా నియమించినందుకు జిల్లా ఫోరం నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.

మిర్యాలగూడ రూరల్ : జాతీయ స్థాయి బేస్ బాల్ పోటీలకు మిర్యాలగూడ మండలానికి చెందిన కె.వినయ్‌కుమార్, ఆర్.కావ్య, ఎస్.కీర్త, బి.సంగీతలు ఎంపికైనట్లు బేస్‌బాల్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు అమరావతి సైదులు, చిత్ర మల్లేష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 14, 15, 16 తేదీల్లో నిర్మల్ జిల్లాలోని ఎన్‌టీఆర్ స్టేడియంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి జూనియర్స్ పోటీల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈనెల 2 నుంచి 8వరకు పంజాబ్‌లోని సంగూరులో 32వ జాతీయ స్థాయి జూనియర్ బేస్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలకు తెలంగాణ తరుపున ప్రాతినిధ్యం వహించబోతున్నట్లు చెప్పారు. సత్తా చాటిన విద్యార్థులను చిత్ర మల్లేష్, పాశం నరసింహారెడ్డి, శంకర్, స్వామికుమార్, వెంకటేశ్వర్లు, రవి, జోజి, శివ, వరమ్మ, లక్ష్మీ, మౌనిక, శాంతి, ఉషశ్రీ, శోభా తదితరులు అభినందించారు.

శ్రీనాథ్‌కు సర్టిఫైడ్ ట్రైనర్ సర్టిఫికెట్

నవతెలంగాణ-చండూరు



ఇంపోర్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నల్లగొండలో నీలగి టీటీటీ WS 181 బ్యాచ్ ఆఫ్లైన్ తరగతులు 28, 29 తేదీలలో క్లాసిక్ రెస్టారెంట్ లో నిర్వహించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి 27 మంది శిక్షణ పూర్తి చేసుకొని సర్టిఫికెట్లు పొందారు. శిక్షాన పూర్తిచేసుకున్న వారిలో చండూరు. గీత విద్యాలయం 8 వ తరగతి విద్యార్థి పోలోజు శ్రీనాథ్‌కు నల్లగొండ వన్ టౌన్ సీఐ శేఖర్ రెడ్డి నుండి సర్టిఫికెట్ అందజేశారు. సోమవారం స్థానిక గీత విద్య లయం లో ఏర్పాటు చేసిని అభినందన కార్యక్రమంలో ప్రిన్సిపేల్ పోలోజు నర్సింహచారి మాట్లాడుతూ మరిన్ని విజయాలు సాధించి జీవితంలో ఉన్నత శిఖరలు, అదిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయలు, విద్యార్థులు పాల్గొన్నారు.

మెయిన్‌రోడ్డుపై హైటెన్షన్ వైర్లు వెళ్లేలా పనులు చేపట్టాలి



నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి పట్టణంలోని తాతానగర్, ఓంకార్‌నగర్, పహాడినగర్, బంజారా హిల్స్‌కాలనీ లలో గల ఇండ్ల పై నుండి గల హైటెన్షన్ వైర్లను కూడా మెయిన్ రోడ్డు పై నుండి వెళ్ళటం వలన ప్రజలకు మేలు జరగాలని గత ప్రభుత్వం మంజురు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పనులు చేపట్టడం లేదని నిరసిస్తూ సోమవారం ప్రిన్స్ చౌరస్తా వద్ద నిరసన తెలిపారు. అనంతరం భువనగిరి జిల్లా విద్యుత్ ఎస్ఈ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ 15 రోజుల కింద ఓంకార్‌నగర్‌లో గృహ నిర్మాణ కార్మికుడు కరెంట్ షాక్ తో మృతి చెందాడన్నారు. గతంలో కూడా చాలామందికి విద్యుద్ఘాతమై మృతి చెందిన సంఘటనలు చోటుచేసుకున్నాయన్నారు.అధికారులు 15 రోజులలో పనులు ప్రారంభిస్తామని హామీ ఇవ్వడంతో నిరసన కార్యక్రమాన్ని విరమించారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మాజీ జిల్లా అధ్యక్షులు కొలుపుల అమరేందర్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఏవీ కిరణ్ కుమార్, బీఆర్ఎస్ పట్టణ ప్రధానకార్యదర్శి రచ్చ శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లు కాజా అజీముద్దీన్, దిడ్డికాడి భగత్, చేన్న మహేష్, తుమ్మల పాండు, తాడూరి భిక్షపతి, తాడెం రాజశేఖర్, బబ్లు , ఇస్మాయిల్, సిరిపంగ సుభాష్, నీలకొండ శివ, శాగంటి నర్సింహ, గుర్రాల శ్రీశైలం, గుండెబోయిన నర్సింహ; పెంట నితీష్, సూరజ్, పండు, సైదులు పాల్గొన్నారు.

పట్టాలిచ్చిన వారికి స్థలాలు చూపించాలని వినతి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



భువనగిరి పట్టణంలో నిరుపేదలకు పట్టాలు ఇచ్చిన స్థలాలు చూపించాలని కోరుతూ సోమవారం సీపీఐ(ఎం) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆ పార్టీ పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ మాట్లాడుతూ భువనగిరి పట్టణంలో 105 మందికి 15 ఏండ్లకింద మొగ్గంపల్లి రైల్వే 700 సర్వే నెంబర్‌లో ఇండ్ల పట్టాలు అందజేశారన్నారు. హుస్నాబాద్‌లోని ఇందిరమ్మ కాలనీలో మూడో విడతల వారికి చూపించే స్థలంలో తిమ్మాపురం గ్రామ స్తులకు ఆ స్థలాన్ని కేటాయించి వారికి లేఔట్ చేసి ఇవ్వడం వలన ఆర్థిక ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. వెంటనే పట్టాలు ఇచ్చిన వారికి స్థలాలు చూపించాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో బండెలఎల్లయ్య, వల్దాసు అంజయ్య, పర్వత్ బాలకృష్ణ, కొత్త లక్ష్మయ్య, పల్లెపాటి జయమ్మ, బండారి నవనీత, నర్సమ్మ, పర్వత్ దశరథ, కూరారం పోచయ్య ఉన్నారు.

ఆదిత్య పాఠశాలలో బతుకమ్మ సంబురాలు

నవతెలంగాణ-మిర్యాలగూడ



పట్టణంలోని ఆదిత్య పాఠశాల లో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు . బతుకమ్మ గురించి విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులకు తరగతుల వారిగా పోటీలు నిర్వహించారు. మధ్యాహ్నం సమయం లో విద్యార్థుల మాతృమూర్తులకి బతుకమ్మ పోటీలు, ఉత్తమ వస్త్రాధారణ పోటీలని చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి మాట్లాడుతూ సాంస్కృతిక పునర్జీవనం లో భాగంగా ఆదిత్య పాఠశాల ఈ బతుకమ్మ సంబురాలు నిర్వహించడం ఎంతో గొప్ప విషయం అని కొనియాడారు. పాఠశాల కరెస్పాండంట్ మారుతీ అమరేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాన్ని ప్రతి బింభించే ఈ పండుగని గురించి ప్రతీ ఒక్కరూ తెలుసుకోవాలనే సదుద్దేశం తో ముందస్తుగా ఈ బతుకమ్మ సంబరాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉత్తమ బతుకమ్మ, ఉత్తమ వస్త్రాలంకరణ, తరగతుల వారీగా ఉత్తమ బతుకమ్మ, గ్రాండ్ పేరెంట్స్ ఉత్తమ బతుకమ్మ పోటీల్లో గెలుపొందిన విజేతలకి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం లో ఎంఈఓ ఏల్ బాలు నాయక్, ఒకటవ వార్డు కౌన్సిలర్ శాగా. జయలక్ష్మి, ట్రస్మా డిస్ట్రిక్ట్ జనరల్ సెక్రటరీ గాదె రవీందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సిద్దు నాయక్,ప్రిన్సిపాల్ బంటు నాగరాజు, వైస్ ప్రిన్సిపాల్ కట్టా అనిత, ఉపాధ్యాయులు, తల్లీ దండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అభ్యాస్ ప్రైమరీ పాఠశాలలో బతుకమ్మ పండుగ వేడుకలు

పట్టణంలోని అభ్యాస్ ప్రైమరీ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అభ్యాస్ విద్యాసంస్థల అధినేత వంగాల నిరంజన్ రెడ్డి పుష్పలత పాఠశాలలో బతుకమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ శ్వేత, అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

ఉత్తమ కరాటే మాస్టర్‌గా పోతుగంటి శ్రీనివాస్

నవతెలంగాణ-నిడమనూరు



ప్రభుత్వ పాఠశాలల్లో విద్యానభ్యసించే అనేక మంది విద్యార్థులకు కరాటే శిక్షణ అందించి జాతీయ స్థాయిలో గోల్డ్ మెడల్స్ సాధించిన కరాటే మాస్టర్ పోతుగంటి శ్రీనివాస్ ని మిర్యాలగూడ శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, మండల విద్యాధికారి లావూరి వెంకన్న ు ప్రత్యేకంగా అభినందించారు. మండలం లోని తుమ్మడం గ్రామానికి చెందిన పోతుగంటి శ్రీనివాస్ ఈ నేల 29న మిర్యాలగూడ లోని రైస్ మిలర్స్ అసోసియేషన్ హాల్లో సుమన్ షాటోఖాన్ కరాటే అకాడమి ఆధ్వర్యంలో జరిగిన జరిగిన 22వ జాతీయ స్థాయి కరాటే పోటిల్లో మిర్యాలగూడ మండలం తుంగపాడ్ ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు కరాటే శిక్షణ అందించి జాతీయ స్థాయి పోటిల్లో విద్యార్థులు గోల్డ్ మెడల్స్ సాధించాడం పట్ల కరాటే మాస్టర్ పోతుగంటి శ్రీనివాస్ ను ప్రత్యేకంగా షాలువా కప్పి సన్మానించారు. ఎంతో మంది విద్యార్థులకు కరాటే శిక్షణ ద్వారా మంచి గుర్తిపును తీసుకొచారని పేర్కొన్నారు. తన కృషికి దక్కిన గౌరవగా కరాటే మాస్టర్ శ్రీనివాస్ ఆనందం వ్యక్తం చేశారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
మంగళవారం | అక్టోబర్ 01 , 2024 | www.navatelangana.com

దళితవనంలో మెరిసిన ఆణిముత్యాలు

● ఒకే ఇంట్లో ఇద్దరికీ మెడికల్ సీటు

నవతెలంగాణ-పెద్దవూర

మండలంలోని చింతపల్లి గ్రామానికి చెందిన చినపాక లక్ష్మీనారాయణ, మంజుల కుమారులు రాకేష్, రితీష్ మెడికల్ సిట్ సాధించారు. వీరు 8వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ సిఓఈ అలుగునూర్ కరీంనగర్‌లో చదివారు. 5వ తరగతి 10వ తరగతి వరకు,తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ నకిరేకల్, ఇంటర్మీడియట్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ గౌలిదొడ్డి లో చదివి డైరెక్ట్ గా ఎంబిబిఎస్ సాధించారు.ప్రభుత్వం మెడికల్ కాలేజ్ మహబూబాబాద్ లో ఫస్ట్ రౌండ్లో సీటు సాధించారు.





వరద బాధిత విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ

నవతెలంగాణ-నూతనకల్



భారీ వర్షాలు, వరదలకు పుస్తకాలు తడిసి పూర్తిగా పాడవడంతో బాధిత విద్యార్థుల ఇబ్బందుల, సమస్యలపై స్పందించి నోట్‌బుక్స్ పెన్నులను పంపిణీ చేయడం అభినందనీయమని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు డి శివయ్య అన్నారు. సోమవారం మండల పరిధిలోని మిర్యాలలో ప్రాథమికోన్నత పాఠశాలలోని విద్యార్థులకు అదే గ్రామానికి చెందిన మాజీ దేవాలయ కమిటీ చైర్మన్ కాస శ్రీనివాస్ అతని స్నేహితుడు మెంచు సోమనసయ్య జ్ఞాపకార్థం, మరోదాత దారం శ్రీనివాస్ ఉచితంగా అందించే నోట్స్ పుస్తకాలను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉభయ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఈ లింగారెడ్డి, వాంకుడోత్ వెంకన్న పాఠశాల ఉపాధ్యాయ సిద్ధిక్ పాష, అజయ్ కుమార్, చిలకమ్మ, మంగు, డోర్నెస్, నుశ్రతున్నిసా బేగం, అరుణ, సీతా రవి పాల్గొన్నారు.

శ్మశానవాటికను ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



దళితుల శ్మశాన వాటికను ఆక్రమించుకొని సమాధులను ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున, ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు బకరం శ్రీనివాస్ కోరారు. సోమవారం నార్కట్‌పల్లి మండలం నక్కలపల్లి గ్రామానికి చెందిన దళితులతో కలిసి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 100 సంవత్సరాలకు పూర్వం నుండి 1.30 గుంటల భూమి లో స్మశాన వాటిక ఏర్పాటు చేసుకొని సమాధులు కట్టి బొందలు పెట్టడం జరిగిందని తెలిపారు. ఆభూమిని గుత్తా సందీప్ రెడ్డి, గుత్తా సంధ్యారెడ్డి, గుత్తా ప్రేమలత భూమిని ఆక్రమించి దళితుల సమాధులను ధ్వంసం చేసి అక్కడికి వెళ్లిన వారిపై దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని తెలిపారు. అక్రమాలకు పాల్పడుతున్న వారిపైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని కోరారు. స్పందించిన కలెక్టర్ చర్యలు తీసుకుంటామని హామీనిచ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు రేమిదాలో పరిసరాములు, గ్రామ నాయకులు సైదులు, గద్దపాటి సైదులు, భాషపాక రవికుమార్, జిల్లా పృథ్వీరాజ్, శ్రీపతి వెంకటేశం, శ్రీపతి కుమార్, గద్దపాటి కృష్ణ, జిల్లా యాదగిరి, గడ్డం కాశయ్య, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే కృషి

నవతెలంగాణ-చౌటుప్పల్



మునుగోడు నియోజకవర్గంలో విద్యుత్ సమస్య పరిష్కారానికి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని కృషిచేస్తున్నారని చౌటుప్పల్ మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు.సోమవారం మున్సిపల్ పరిధిలోని లక్కారంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశం ఆ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నర్సింహాగౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే కృషితో చౌటుప్పల్‌కు 15 కోట్ల రూపాయలు మంజూరైనట్టు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డుల్లో విద్యుత్తు సమస్యలను కౌన్సిలర్లు, ఆ వార్డు అధ్యక్షులు తీర్మాణాలతో వినతిపత్రాలను చైర్మెన్‌కు అందజేశారు. ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్, కౌన్సిలర్లు కొయ్యడ సైదులుగౌడ్, బండమీది మల్లేశ్, నాయకులు ఉబ్బు వెంకటయ్య, కాసర్ల శ్రీనివాస్‌రెడ్డి, పోలోజు అనిల్‌కుమార్,అంతటి బాలరాజు, బొడిగెబాలకృష్ణగౌడ్, సందగల్ల సతీశ్, వార్డు అధ్యక్షులు మొగుదాల రమేశ్‌గౌడ్, దొనకొండ కృష్ణ, పాశం శ్రీను, లందగిరియాదయ్య, మలిగెమల్లేశ్, ఆవుల యేసు, ఉడుగు వెంకటేశ్, చింతలసాయిలు, పోలోజు గోవర్ధన్, ఎమ్‌డి.హన్నూబాయి, కొండూరు వెంకన్న, కేతరాజు అచ్చయ్య, తొర్పునూరి రవి, బొబ్బిళ్ల మురళి, చామకూర యాదయ్య, పోలోజు శ్రీనివాస్‌చారి పాల్గొన్నారు.

అన్యాక్రాంతమైన వడ్డెర మఠాన్ని కాపాడాలని వినతి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో వడ్డెర మఠానికి చెందిన ఐదెకరాల భూమి అన్యాక్రాంతం అయ్యిందని, ఆ భూమిని కాపాడాలని కోరుతూ తెలంగాణ వడ్డెర సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎత్తరి గణేష్,వల్లెపు నర్సింహులు సోమవారం కలెక్టర్ హనుమంత్ కే.జెండగేకు గ్రీవెన్స్‌డేలో, ఆలేరు తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డికి వేర్వేరుగా వినతిపత్రాలు అందజేశారు. కొలనుపాక గ్రామంలో వడ్డెర కులానికి చెందిన వడ్డెర మఠం నక్క నారాయణ గుడి, సర్వేనెంబర్ 86, 87లో 5 ఎకరాల భూమి మా వడ్డెర కులానికి చెందినదన్నారు..పూర్వం రాజుల కాలం నుండి 10 వ శతాబ్దం మఠాలు దేవాలయాలకు అనుబంధంగా ఉండేవని, మఠాలలో ఆచార్యులు, విద్యార్థులకు విద్యా బోధన చేస్తుండేవారని, మఠాలన్ని విద్యాకేంద్రాలే కాకుండా సాంస్కృతిక కేంద్రాలుగా ఉండి ప్రజా సమస్యను పరిష్కరిస్తూ ఉండేవన్నారు. వడ్డెర కులస్తులు నిత్యం నక్క నారాయణ గుడిని పూజించేవారని ఎర్కొన్నారు. ప్రస్తుతం వడ్డెర మట్టం, నక్క నారాయణ గుడి సంబంధించిన భూమి అన్యాక్రాంతమైందని ఆవేదన వ్యక్తం చేస్తు, తెలంగాణ రాష్ట్రంలో వడ్డెర కులానికి చెందిన ఏకైక వడ్డెర మట్టం నక్క నారాయణ గుడి మా కులదైవం అట్టి వడ్డెర కులానికి చెందిన వడ్డెర మఠం నక్క నారాయణ గుడి యొక్క భూమిని కాపాడి తిరిగి వడ్డెర మఠానికి ఇచ్చి వడ్డెర కులానికి న్యాయం చేయాలని, గుడి నిర్మాణ అభివృద్ధి చేయాలని పేర్కొన్నారు.వినతిపత్రం అందజేసిన వారిలో వల్లెపు నర్సింహులు, ఓర్సు నరసయ్య వల్లభ పరశురాములు, ఒర్సు పెద్ద నరసయ్య, వల్లెపు బాబు, వల్లెపు ఎల్లయ్య, శివరాత్రి మల్లేష్, వల్లెపు బూరుమల్లయ్య, పల్లపు సాయిలు, ఓర్సు ఎల్లయ్య ఉన్నారు.



బదిలీ ఉపాధ్యాయులకు ఆత్మీయ వీడ్కోలు

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండలంలోని రఘునాథపురం పాఠశాలలో పని చేసి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు పాఠశాలలో వీడ్కోలు, ఉద్యోగ విరమణ సమావేశం సోమవారం ఘనంగా నిర్వహించారు. హెచ్ఎం పెంటపర్తి మాధవరెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఉద్యోగ విరమణ పొందిన స్వీపర్ సత్తమ్మ భిక్షపతి దంపతులను ఘనంగా సన్మానించారు. బదిలీ పై వెళ్లిన ఉపాధ్యాయులు పల్లె భార్గవి గొలుసుల శిరీష, దూస రజిత, వాన రాసి కనకయ్య, జీడిమెట్ల స్వప్న గుండు సునీత, ఉయ్యాల పార్వతమ్మ గడగో గాజు వెంకటాచారిలను సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ చందారమేష్, ప్రధానోపాధ్యాయులు మనోజ్‌కుమార్, గాయంబాల్రెడ్డి, రిటైర్డ్ ఎంఈఓలు బల్ల దామోదర్,వంచ ఉపేందర్‌రెడ్డి, బుడిగె పెంటయ్య, కలకుంట్ల కవిత పాల్గొన్నారు.



IN THE COURT OF HON'BLE Xth JUDICIAL MAGISTRATE OF FIRST CLASS AT:: HYDERABAD
CRL.M.P.No.1506 OF 2024
IN
STC.N.1.2490 OF 2022

BETWEEN:
M/s.Genome Agritech Private Limited
...Petitioner/Complainant
AND
M/s.Chaithanya Seeds, Pesticides & Fertilisers and another
...Respondent/Accused No.1 & 2

PROCLAMATION REQUIRING THE APPEARANCE OF A PERSON ACCUSED U/s.82 of Cr PC

Whereas the complaint has been made before Xth Judicial Magistrate of First Class, At: Hyderabad that (1).M/s.Chaithanya Seeds, Pesticides & Fertilisers, 1-96, Thangadipally Road, Choutuppal, Nalgonda, Telangana-508252. Rep.by its Proprietor Sr.Yerra Pentaiah and (2).Sri.Yerra Pentaiah S/o.Y.Muthaiah Proprietor of M/s. Chaithanya Seeds, Pesticides & Fertilisers R/o.1-5/W, Peepal Pahad, Choutuppal, Nalgonda, Telangana-508 252, has committed the offence of U/s.138 of N.I. Act, punishable under the said section and it has been returned to a warrant of arrest thereupon issued that the said Sri.Yerra Pentaiah, cannot be found and whereas it has been shown to the satisfaction of the court that the said Sri.Yerra Pentaiah, as absconded (or is concealing himself to avoid the execution of the said Warrant).

Proclamation is hereby made that the above said respondent/ absconding accused i.e. Sri.Yerra Pentaiah, is required to appear **at 10.30 A.M., before the Hon'ble Xth Judicial Magistrate of First Class, At: Manoranjan Complex, Hyderabad** to answer the said complaint **on the 4th day of November, 2024.**

//By order of the Court//
Sd/-
Xth J.M.F.C
At: Hyderababd
Off: H.No. 3-6-69/B/13, Plot No.92 Sri Giri Nilayam, Avanthinagar Colony, Basheerbagh, Hyd-500 029, Mobile, 98481 99270

ఉక్కు సంకల్పం, రైతుల పక్షపాతి ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

ఆలేరు నియోజకవర్గానికి సాగు నీరు అందించే ఉక్కు సంకల్పంతో ఎనలేని కృషి చేస్తూ రైతుల పక్షపాతిగా ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య నిలిచారని యాదగిరి గుట్ట మండల ఓబీసీ మోర్చా చైర్మెన్ శిఖ అరవింద్‌గౌడ్ అన్నారు.సోమవారం యాదగిరిగుట్ట మండలం మల్లాపూర్‌లోని చెరువును ప్రభుత్వ విప్‌తో కలిసి అరవింద్‌గౌడ్ సందర్శించారు. అనంతరం బీర్ల ఐలయ్యకు అరవింద్‌గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలపడంతో పాటు సన్మానించారు.ఈ సందర్భంగా అరవింద్ మాట్లాడుతూ గత పాలకులు రైతులకోసం ఎన్నడూ ప్రజా సమస్యలు తీర్చిన పాపానా పోలేదన్నారు. ప్రతి సమస్య పరిష్కారం కోసం బీర్ల ఐలయ్య ఎనలేని కృషి చేస్తున్నారని, ఆలేరు నియోజకవర్గానికి ఆయన లాంటి సేవకుడు దొరకడం ఆలేరు ప్రజల అదృష్టమన్నారు.నియోజకవర్గంలోని ప్రతి చెరువును నింపడమే తన లక్ష్యంగా పెట్టుకొని మంత్రులతో సంప్రదిస్తూ, ప్రతిరోజు ప్రతి గ్రామంలో ఉన్న చెరువులను సందర్శించి, సాగునీటి జలాలను అందించడమే లక్ష్యంగా బీర్ల ఐలయ్య పని చేస్తున్నారని తెలిపారు.



ఘనంగా ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమం



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

భారత ప్రభుత్వం యువజన వ్యవహారలు, క్రీడల మంత్రిత్వ శాఖ నెహ్రూ యువ కేంద్ర నల్గొండలో గత 5 సంవత్సరాలుగా అకౌంట్స్ అండ్ ప్రోగ్రాం సూపర్వైజర్‌గా పనిచేసి వై రమేష్ పదవి విరమణ సన్మాన కార్యక్రమాన్ని నెహ్రూ యువ కేంద్ర, యువజన సంఘాల వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత స్టేట్ డైరెక్టర్ ఆంధ్ర ప్రదేశ్ ఆర్. వెంకటేశం ఆయన సేవలను కొనియాడారు. డిపిఆర్ఓ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రమేష్ సహచర్యం చిరస్మరణీయమైనదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అధికారులు, అనధికారులు యువజన సంఘ సభ్యులు అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఏపీఏ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొని శ్రీ రమేష్ దంపతులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో యువజన కేంద్రం జిల్లా అధికారి ప్రవీణ్ సింగ్, రాష్ట్ర కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE : AT BHONGIR
E.P.NO.03 OF 2016
IN
O.S.NO.115 OF 2011

Between:
Chintha Buchaiah
.....Decree holder
AND
Madothu thouriya and others
...judgment Debtors

NOTICE

To
1. Madothu Thouriya S/o Devula,
2. Madothu Bichha S/o Jalam,
3.Chintha Ramesh S/o Ramaiah,
4.Madothu Lalee W/o Chandu,
5.Madothu Mukundam S/o Sakru,
6.Madothu Kusmi W/o Panchya

All agriculturists and residents of Dharmaram Village, Thurkapally Mandal, Yadadri Bhuvanagiri District.

That the above case in posted 29-11-2024 for your appearance and in case, if you the above addressees herein fail to attend before the above said court in the above said case on 29-11-2024 at 10-30 AM, the matter will be decided expart.

(BY ORDER OF THE HON'BLE COURT)
G.SREENIVASREDDY,
Advocate,
Bhongir.
Cell No. 9848411034.

మహారాజశ్రీ గౌరవ ప్రిన్సిపాల్ జిల్లా జడ్జి కోర్టు-సూర్యాపేట
G.W.O.P. No: 07/2024

బిట్వీన్:
మందపల్లి సీతారామమ్మ మరియు ఇంకోకరు
.....పిటీషనర్స్/వాదులు
మరియు
ఎవరికి సంబంధించితే వారికి
.....ప్రతివాదులు

నోటీసు

పైన పేర్కొన్న వాదులు కీ॥శే॥ మందపల్లి సంతోష్ కుమార్ గారికి తల్లి, తండ్రి అయి ఉన్నారు. కీ॥శే॥ మందపల్లి సంతోష్ కుమార్, అతని భార్య ఝాన్సీరాణి మరియు పెద్ద కూతురు యోజిత క్రిష్ణ మరణించినారు. వారికి గగన క్రిష్ణ @ గగన క్రిష్ణ కుమారి అను మైనర్ కూతురు కలదు వారి మరణానంతరం మైనర్ యొక్క యోగక్షేమాలు వాదులు చూసుకుంటున్నారు. పైన పేర్కొన్న వాదులు మైనర్ గగన క్రిష్ణ @ గగన క్రిష్ణ కుమారికి నాయనమ్మ, తాతాయ్య అయి ఉన్నారు. వారిని మైనర్ యొక్క సంరక్షకులుగా ప్రకటించమని పైన పేర్కొన్న కోర్టు వారి ఎదుట పిటీషన్ వేసియున్నారు. ఇట్టి పిటీషన్ తేది: 15-10-2024 న వాయిదా ఉన్నది. ఇట్టి పిటీషన్ పై ఎవరికైననూ అభ్యంతరాలు, ఆక్షేపణలు ఉన్న యెడల **ది.15-10-2024 న ఉ॥గం॥ 10:30 ని॥లకు** పైన పేర్కొన్న కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, మీ తరపు న్యాయవాది ద్వారా గాని హాజరు కాగలరు. లేనిచో మీ పరోక్షముందు కేసు తీర్మానించబడును.

//కోర్టు వారి అనుమతితో//
కాటి రేణు
న్యాయవాది-కోదాడ
సెల్: 9133435445



లాటరీ స్కీంలను నిర్వహిస్తే కఠిన చర్యలు

● ఎస్సై కే.రంగారెడ్డి

నవతెలంగాణ-మర్రిగూడ

మండలంలోని కొన్ని గ్రామాలలో దసరా పండగ సంద ర్భంగా కొంతమంది వ్యక్తులు లాటరీ స్కీమ్ లు నిర్వహిస్తున్నారని,లాటరీ స్కీం లను నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ కే.రంగారెడ్డి అన్నారు. సోమవారం స్థానికంగా ఆయన మాట్లాడారు.ప్రజలను మోసం చేస్తూ అక్రమ పద్ధతిలో డబ్బులు సంపాదించాలనే ఉదేశ్యం తో 100 రూపాయలు కొట్టు మేకను పట్టు అని ప్రజలను మభ్య పెట్టి అక్రమ దందా చేస్తున్నారని.ఇట్టి లాటరీ సిస్టమ్ ప్రభుత్వం చేత నిషేడించబండిందని అన్నారు.ఎవరైనా లాటరీ స్కీం లను నిర్వహిస్తున్నారని తెలిస్తే పోలీసులకు సమాచారం అందజేయాలని పేర్కొన్నారు.ఈ సందర్భంగా లాటరీ స్కీం లను నిర్వహిస్తున్న కొంతమంది వ్యక్తులకు ఆయన స్టేషన్ కు పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చి నోటీసులు అందజేయడం జరిగింది.



దళారుల చేతుల్లో మోసపోతున్న రైతులు

నవతెలంగాణ-మునుగోడు

రైతులు ఆరుకాల కష్టపడి పండించిన పంటను గిట్టుబాటు ధరకు అమ్ముకునేందుకు ప్రభుత్వం సీసీఐ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో రైతులు పండించిన పంటను దళారులకు అమ్మడంతో తీవ్రంగా నష్టపోతున్నారని సీపీఐ(ఎం) మండల సహాయ కార్యదర్శి వరుకుప్పల ముత్యాలు ఆవేదన వ్యక్తం చేశారు . సోమవారం మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పత్తి పంట విక్రయించుకునేందుకు కొనుగోలు కేంద్రాలు లేకపోవడంతో 7100 మద్దతు ధర ఉండగా దళారులు రైతుల నుంచి 5000 నుండి 6000 లోపు మాత్రమే కొనుగోలు చేస్తున్నారన్నారు. ఒక్క కింటాల్‌పై వెయ్యి రూపాయలు చొప్పున నిలుదోపిడి చేస్తున్నారన్నారు . తక్షణమే ప్రభుత్వం స్పందించి క్వింటాల్ పత్తికి 12 వేల మద్దతు ధర ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . లేనిపక్షంలో రైతులతో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల నాయకులు సాగర్ల మల్లేష్, డీవైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు కట్ట లింగస్వామి, ప్రజానాట్యమండలి మండల బాధ్యులు సిహెచ్ బిక్షం, ఎండి సిద్దిక్, యాట గణేష్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేయాలి

నవతెలంగాణ-చండూరు

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన మాట ప్రకారంగా ఎలాంటిఆంక్షలు లేకుండా ప్రతి రైతుకూ రెండు లక్షల రుణమాఫీ చేయాలని సీపీఐ నల్గొండ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయం మాధగోని నరసింహ భవనంలో నిర్వహించిన పార్టీ మునుగోడు నియోజకవర్గస్థాయి జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రజాసంఘాల సమావేశంలో ఆయన మాట్లాడారు. చాలామంది రైతులు రుణమాఫీ కాక బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు బంధు డబ్బులు కూడా రైతు ఖాతాలో జమ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆ పార్టీ చండూరు మండల కార్యదర్శి నలపరాజు సతీష్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ అంజాచారి, నలపరాజు రామలింగయ్య, బొల్గూరి నరసింహ, రామచంద్రయ్య, తీర్పారి వెంకటేశ్వర్లు, జిల్లాకౌన్సిల్ సభ్యులు ఈదుల భిక్షంరెడ్డి, చాపల శ్రీను, సూదన బోయిన రమేష్, భాస్కర్, బూడిద సురేష్ తదితరులు పాల్గొన్నారు.

'ప్రజలను భిక్షగాళ్లను చేస్తున్న పాలకులు'

నవతెలంగాణ-తుంగతుర్తి



ఓట్ల కోసం అమలుకు సాధ్యం కానీ పథకాలను ప్రకటించి గెలిచిన తర్వాత ప్రజలని బిచ్చగాళ్ళ మాదిరిగా ఆ పథకాల కోసం ఎదురుచూసే విధంగా పాలకులు ప్రజల్ని మోసం చేస్తున్నారని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాసు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం తుంగతుర్తి మండల పరిధిలోని వెలుగుపల్లి గ్రామ సీపీఐ(ఎం) శాఖ మహాసభలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోవడం వల్ల అభివృద్ధి కుంటుబడిందన్నారు. ప్రభుత్వాలు ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేసి ప్రజా సమస్యల పరిష్కారం కోసం చిత్తశుద్ధితో పనిచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గడ్డం ఎల్లయ్య, గుడిపాటి వెంకయ్య, మల్లెపాక రామచంద్రం, మల్లయ్య, సత్తయ్య, నాగరాజు, పిచ్చమ్మ బురకమ్మ పాల్గొన్నారు.



కేసు నమోదైనా.. ఆగని మైనింగ్

నవతెలంగాణ-మఠంపల్లి

మండలంలోని గుండ్లపల్లి సమీపంలో నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న మైనింగ్ తవ్వకాలపై కేసు నమోదు అయినా.. తవ్వకాలు ఆగడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. రెండు రోజుల క్రితం గ్రామంలో నిబంధనలకు విరుద్ధంగా మైనింగ్ చేస్తున్నారని పిర్యాదు చేయటంతో మఠంపల్లి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారని అయినా ఆది, సోమవారాల్లో తిరిగి ఉదయం సాయంత్రం బ్లాస్టింగ్ చేస్తున్నారని, దీంతో పెద్ద, పెద్ద శబ్దాలతో ఇండ్లలోని సామాన్లు కదిరిపోతున్నాయని, పలువురు గ్రామస్తులు భయాందోళన గురవుతున్నామని తెలిపారు. వెంటనే బ్లాస్టింగులు ఆపకపోతే ప్రత్యక్ష పోరాటానికిదిగుతామని హెచ్చరించారు.

జాతీయ స్థాయి కరాటే పోటీల్లో గోల్డ్ మెడల్స్

నవతెలంగాణ-మిర్యాలగూడ



ఈ నేల 29న మిర్యాలగూడ లోని రైస్ మిలర్స్ అసోసియేషన్ హాల్లో సుమన్ షాటోఖాన్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన 22వ జాతీయ స్థాయి కరాటే పోటీల్లో మిర్యాలగూడ మండలం లోని తుంగపాడ్ లోని తెలంగాణ ఆదర్శ పాఠశాల విద్యార్థులు గోల్డ్ మెడల్స్ సిల్వర్ బ్రౌంజ్ మెడల్స్ సాదించారు. సోమవారం పాఠశాల లో మెడల్స్ గెలుపొందిన విద్యార్థులకు అభినందన సమావేశం ఏర్పాటు చేసి పాఠశాల ప్రిన్సిపాల్ లోగిశెట్టి రంజిత ఉపాధ్యాయులు కరాటే మాస్టర్ పోతుగంటి శ్రీనివాస్ ను విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు కోటేష్ వెంకటేష్ ,సుశీల పాల్గొన్నారు.



చాంద్ బీ మరణం బాధాకరం

నవతెలంగాణ-మద్దిరాల

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు షేక్ చాంద్ బీ మరణం బాధాకరమని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి అన్నారు. అనారోగ్యంతో బాధ పడుతూ సోమవారం మృతి చెందగా ఆమె భౌతికకాయంపై ఎర్ర జెండా కప్పి పూలమాలవేసి జోహార్లు అర్పించి మాట్లాడారు. గోరంట్ల గ్రామానికి చెందిన చాంద్ బీ తెలంగాణ సాయుధ పోరాటంలో భీమిరెడ్డి నరసింహారెడ్డి మల్లు స్వరాజ్యంలతో భర్త మహమ్మద్ సాబ్ కలిసి పనిచేశారని అన్నారు. చాందిబీ మరణం పార్టీకి తీరనిలోటని వారి ఆశయ సాధన కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కందాల శంకర్ రెడ్డి, గ్రామ శాఖ కార్యదర్శి దీకొండ ఉపేందర్, గ్రామ నాయకులు పోలోజు సైదులు, దీకొండ రంగయ్య, బద్దం మల్లారెడ్డి, సత్యం, గంధసిరి ఎల్లయ్య కన్నె వీరన్న, దీకొండ వెంకన్న, తాళ్లపల్లి చంద్రయ్య, పులుసు లింగయ్య, దేవయ్య పాల్గొన్నారు.

విద్యార్థులకు ఎన్ఎంఎంఎస్ పుస్తకాల పంపిణీ

నవతెలంగాణ-తిరుమలగిరి

తెలంగాణ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో సోమవారం తిరుమలగిరి మండల కేంద్రానికి చెందిన ఆదర్శ పాఠశాల (అనంతారం) లో 8వ తరగతి చదువుతున్న కొంతమంది విద్యార్థిని విద్యార్థులకు ఎన్ఎంఎంఎస్ పుస్తకాలను ఉచితంగా తపస్ యూనియన్ అధ్యక్షులు యామ రమేష్ అందించారు.ఈ మేరకు పాఠశాల ప్రిన్సిపల్ సంజీవ్ కుమార్ తపస్ యూనియన్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

బతుకమ్మ సంబురాలు

నవతెలంగాణ-అర్వపల్లి

మండల పరిధిలోని కోమటిపల్లి ప్రాథమిక పాఠశాలలో ముందస్తుగా బతుకమ్మ సంబరాలను కన్నుల పండుగగా జరుపుకున్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు అనుగుణంగా చక్కగా ముస్తాబై కొత్త దుస్తులు ధరించి ఆటలు ఆడుతూ, పాటలు పాడుతూ బతుకమ్మ సంబురాలను ఘనంగా జరుపుకున్నారు. అనంతరం వాటిని చెరువులో వదిలారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉల్లెందుల. సైదులు అభినదించాడు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు ఆర్. సృజన అంగన్వాడీ టీచర్ టి. శివరంజని, యశోధ, పద్మ, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

తెలంగాణ సార్వత్రిక దూర విద్యను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్‌ను సద్వినియోగం చేసుకోవాలని సోమవారం ఇంటింటికి కరపత్రాలను పంపిణీ చేస్తూ ప్రచారం నిర్వహించారు అనంతరం ప్రధానోపాధ్యాయులు ధర్మనాయక్ మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులతో బడికి దూరమై ఉన్నవారు, గృహిణులు,ఇతర ఉద్యోగులు, నిరుద్యోగులు దూరవిద్య ద్వారా పదవ తరగతి, ఇంటర్మీడియట్ చదువుకునే వారికి ఈ నెల 3వతేదీవరకు అవకాశం ఉన్నదని తెలిఆపరు. అభ్యర్థులు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకొని ఫీజు చెల్లించి సంబంధిత అర్హత పత్రాలను ఒరిజినల్ 3,రెండు జతల జిరాక్స్ తో పాఠశాలకు హాజరుకావాలని ,పూర్తి వివరాలు కోసం కోఆర్డినేటర్ ధర్మానాయక్ 9959196955 అసిస్టెంట్ కోఆర్డినేటర్ కొర్ర కృష్ణ కాంత్ నాయక్ 9949003937 కు సంప్రదించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉపేందర్, తావూర్య పేరయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ సిబ్బందికి ఉచిత వైద్య పరీక్షలు

నవతెలంగాణ-కేతెపల్లి

స్వచ్ఛత హి మీసేవ 2024 కార్యక్రమంలో భాగంగా మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు గ్రామపంచాయతీ సిబ్బంది 25 మందికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బి శ్రీనివాసరావు ,ఎంపిఓ భాగ్యలక్ష్మి డాక్టర్ అర్చన , మూసి ఏఈ మమత పంచాయతీ కార్యదర్శి పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లాస్థాయిలో ప్రతిభ చాటిన జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులు

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



ఈనెల 28వ తేదీ న జిల్లా కేంద్రంలోని డైట్ కళాశాలలో జరిగినే జిల్లా స్థాయి జానపద నృత్యం, పర్యావరణ పరిరక్షణ, లింగ వివక్ష అనే అంశాల పైన నాటికలు , కృత్రిమ మేధా సెమినార్ పోటీల్లో కొండమల్లేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ చాటారు. ఎయిడ్స్ నిర్మూలన పైన పోస్టల్ ప్రజెంటేషన్ లో పాఠశాలకు చెందిన హారిక వర్ధన జిల్లా స్థాయిలో మొదటి బహుమతి సాధించగా, కృత్రిమ మేధ సెమినార్ పోటీల్లో పాఠశాలకు చెందిన బొడ్డుపల్లి స్పందన జిల్లాస్థాయి మూడవ బహుమతి సాధించింది. సోమవారం స్థానిక పాఠశాల ఆవరణలో ఎంఈఓ పాఠశాల ప్రధానో పాధ్యాయులు ఆర్.నాగేశ్వరరావు నాయక్, ఉపాధ్యా యులు ప్రతిభ కనబరిచిన విద్యా ర్థులను, గైడ్ టీచర్లను అభినందించారు.

పానుగంటి రాఘవేంద్ర కు డీఎస్సీలో 3వ ర్యాంకు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



మండల కేంద్రంలో ఓ ప్రైవేట్ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న పానుగంటి రాఘవేంద్రకు సోమవారంప్రభుత్వం విడుదల చేసిన డీఎస్సీ ఫలితాలలో స్కూల్ అసిస్టెంట్ జీవశాస్త్రం విభాగంలో నల్గొండ జిల్లాలో 3వ ర్యాంకు సాధించారు. శివప్రసాద్ స్వగ్రామం మునుగోడు మండలం గంగూరి వారి గూడెం. ఆయన నార్కట్ పల్లి లోనే నివాసంఉంటూ ప్రైవేటు ఉపాధ్యాయులుగా పదేండ్లుగా పనిచేస్తున్నారు.

డీఎస్సీలో మాంద్ర శివ ప్రసాద్ ప్రతిభ



మండల పరిధిలోని మాంద్ర గ్రామానికి చెందిన మాంద్ర శివ ప్రసాద్ సోమవారం వెలువడిన డీఎస్సీ ఫలితాల్లో ఎస్టీటీ విభాగంలో 8వ ర్యాంకు సాధించి తమ ప్రతిభను చాటుకున్నారు.ఒకటవ తరగతి నుంచి పదవ తరగతి వరకు ఆ గ్రామంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసించారు. డిగ్రీ నిజాం కళాశాల హైదరాబాద్ లోపీజీ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో, డి ఈ డి టీచర్ ట్రైనింగు నల్లగొండ ప్రభుత్వ డైట్ కళాశాలలో పొందారు.